

నేలకొండపల్లిలో జరిగిన ఎన్నకల సభలో మాట్లాడుతన్న ఎంఎల్‌ఏ, బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి

2లో

మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
గురువారం | 23 | నవంబర్ | 2023 | పేజీలు : 14

# ఖమ్మం వన్ టౌన్ నా గుండెకాయ


- దుర్భరమైన ప్రాంతాన్ని అద్భుతంగా చేసుకున్నాం
- అభివృద్ధి చేసిన నన్ను గెలిపించాలి
- రోడ్‌షోలో పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, నవంబర్ 22(మనం బ్యూరో):** ఖమ్మం నగరంలోని 23, 41 వ డివిజన్ నందు ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ రోడ్ షో చేపట్టారు. ఈ సందర్భంగా ప్రచార వాహనం మీదగా ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం మహర్దశ పడుతుందని, ఇంత అభివృద్ధి చెందుతుందని ఊహించారా.. గతంలో నగరంలో ప్రతి నిత్యం ట్రాఫిక్ జామ్ అయ్యేవి.. దుర్భరమైన ప్రాంతాన్ని నేడు మనం అద్భుతంగా చేసుకున్నామన్నారు. మన ముస్తఫా నగర్ జంక్షన్ని.. మూడు కూడళ్లు కలిసే చోట అబ్దుల్ కలాం విగ్రహన్ని ఏర్పాటు చేసుకున్నాం..ముస్తఫా నగర్ ప్రధాన కూడలిలో గుర్రాలు, ఏనుగుల స్టాచూలు.. లైటింగ్లతో ఈ ప్రాంతాన్ని సుందరంగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసుకున్నం. అంతర్గత రోడ్లు వేసుకున్నం డ్రైనేజీలు నిర్మించుకున్నాం. సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్లు.. ధంసలాపురం ప్లైఓర్ బ్రిడ్జి, సెంట్రల్ లైటింగ్ వెలుతురుతో ధగ ధగ మెరిసే పోయేలా రోడ్లు వేసుకున్నామన్నారు. మన ఆడబిడ్డలు బిందె పట్టుకుని మంచినీళ్ల కోసం బయటికి పోకుండా ట్యాపులు ఏర్పాటు చేసినం.. గతంలో 25వేల నల్ల కలెక్షన్లు ఉండే.. ప్రస్తుతం 75 వేల నల్ల కలెక్షన్లకు పెట్టించినం...జనరేటర్లు, ఇన్వేటర్లు కన్వేటర్లు అన్ని మాయమైపోయినయ్.. 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తున్నం..ముస్తఫా నగర్ అభివృద్ధి గాని, బ్రిడ్జి గాని అన్ని రంగాల్లో ఖమ్మం అభివృద్ధి చేసి మెరిసేలా చేశానన్నారు. ఖమ్మం అంటే నా మార్క్ ఉంది. ముస్తఫా నగర్ ప్రాంత మైనార్టీ 2లో..

# ఖమ్మాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతా

**ప్రజా శక్తి ముందు ఎవరైనా తలవంచాల్సిందే...**
**రోడ్‌షోలో మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం, నవంబర్ 22(మనం బ్యూరో):** హైదరాబాద్ తరువాత ఖమ్మాన్ని ఆదర్శ నగరంగా నిలుపుతానని మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం లో అరాచక శక్తులు వల్ల బీహార్ నీ మించి అరాచకం సాగుతోందన్నారు. నేను నాది అనే అహంకారం తో ఖమ్మం లో అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజాశక్తి ముందు ఎవరైనా తల వంచాల్సిందేనని పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఖమ్మం పట్టణ 25వ డివిజన్ విజయలక్ష్మి హాస్పిటల్ సెంటర్, రిక్క బజార్, గాంధీ పార్క్ ప్రాంతాలలో స్థానిక నాయకులు వడ్డేపల్లి నర్సిరావు, డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , టిడిపి సిపిఐ, పార్టీల నాయకులు, కలిసి తుమ్మల విజయాన్ని ఆకాంక్షిస్తూ రోడ్ షో నిర్వహించారు. అనంతరం జరిగిన స్ట్రీట్ కార్నర్ సభలో పాల్గొన్న తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అవినీతి అహంకార పాలన తో జనం విసుగెత్తిపోయారని అన్నారు. ఖమ్మం లో అరాచక పాలన తరమి కొట్టాలని అమెరికా లో ఉన్న వాళ్ళు ఓటేయడానికి వస్తున్నారన్నారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన పనులే నిలుస్తాయని అన్నారు. గోదావరి జలాలతో పాలేరు రిజర్వాయర్ నింపితే శాశ్వత తాగు నీటి సమస్య కు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఈ చారిత్రక ఎన్నికల్లో నా గెలుపు ఖమ్మం ప్రజానీకం గెలుపు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంజిరాల రాజేష్, పాదిల రవికుమార్, కామ అశోక్ , కూల్ హోమ్ ప్రసాద్, బాణాల లక్ష్మణ్, శ్రీనుతో పాటు పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# దొరని గడీలోనే బంధించి శాశ్వతంగా రాజకీయ సమాధి చేయాలి

**పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**నేలకొండపల్లి, నవంబర్ 22(మనం న్యూస్):** దొరని గడీలోనే బంధించి శాశ్వతంగా రాజకీయ సమాధి చేయాలని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని ముజ్జుగూడెం, అనాసాగరం, కొత్త కొత్తూరు తిరుమలపురం, పైనంపల్లి రామచంద్రపురం, సుర్దేపల్లి మద్రాజుపల్లి చెన్నారం బోదుల బండ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ...సాధించుకున్న తెలంగాణా లో కేసీఆర్ ప్రజల సొమ్ము దోచుకుంటున్నాడన్నారు.దొరని గడీలోనే బంధించి శాశ్వతంగా రాజకీయ సమాధి చేయాలనీ పిలుపునిచ్చారు.ఇందిరమ్మ రాజ్యం వచ్చిన మొదటి సంవత్సరం లోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని,అలాగే పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం లో నాణ్యమైన సన్నబియ్యం అందిస్తుందన్నారు.కేసీఆర్ దోపిడీని రోజూ ప్రశ్నిస్తున్నామని రేవంత్ రెడ్డిని,నన్ను ఓడించడానికి డబ్బుల సంచులు పంపిస్తున్నాడన్నారు. ఆ డబ్బును మీరు తీసుకొని ఓటు మాత్రం హస్తం గుర్తుకు ఓటేసి మీ గుండెల్లో ఉన్న శ్రీనన్న ను గెలిపించలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిషరిస్తామన్నరు.డిసెంబర్ తొమ్మిది న కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయబోతున్నాడన్నారు.రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# మరో ఐదేళ్లు సేవ చేసే అవకాశం కల్పించండి

## టిఆర్ఎస్ పాలేరు అసెంబ్లీ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి

**నేలకొండపల్లి, నవంబర్ 22(మనం న్యూస్):** 24 గంటలు మీకు అందుబాటులో ఉంటున్న.. మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్న నాకు కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి మరో ఐదేళ్ల సేవ చేసే అవకాశం కల్పించాలని టిఆర్ఎస్ పార్టీ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని మంగాపురం తండా, ముజ్జుగూడెం, నేలకొండపల్లి గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలు, గజమాలతో ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ నేలకొండపల్లి పట్టణ కేంద్రంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారానికి హాజరైన అశేష జనవాహిని చూపిన అభిమానాన్ని జీవితాంతం గుర్తుపెట్టుకుంటానన్నారు. ఇదే పట్టుదలను ఓటు వేసే వరకు కొనసాగించాలన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలు అనేక రకాలుగా లబ్ధి పొందారన్నారు. పేద ప్రజల అభివృద్ధి కోసం 24 గంటల పాటు ఆలోచిస్తూ అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అటువంటి అభివృద్ధి ఫలాలు నిరంతరం కొనసాగాలంటే టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మరోసారి గెలిపించాల్సిన బాధ్యత అను ప్రజలు గుర్తించాలన్నారు. మూడోసారి ముచ్చటగా అధికారం చేపట్టేందుకు మీరంతా పట్టుదలగా పని చేయాలన్నారు. నేలకొండపల్లిలో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందించే బాధ్యత తనదేనన్నారు. నేలకొండపల్లి పట్టణానికి 10 కోట్ల రూపాయలు కేటాయించిన పరిస్థితి గతంలో ఎన్నడూ లేదని అది కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ మండలం, నియోజకవర్గంతో ఎటువంటి సంబంధం లేని వ్యక్తులు ఇక్కడికి వచ్చి పోటీ చేసి డబ్బులు కుమ్మరించి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారన్నారు. అటువంటి వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ గడ్డమీద పుట్టిన బిడ్డగా ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ మీ కోసం, మీ అభివృద్ధి కుటుంబం కోసం ఆలోచిస్తున్నా వ్యక్తిగా నాకు మరోసారి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు జీవన్, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, సిడిసి చైర్మన్ నెల్లూరు లీల ప్రసాద్, అనగాని నరసింహారావు, శీలం వెంకటలక్ష్మి, రాయపూడి నవీన్, యాతాకుల భాస్కర్, గొలుసు రవి, ఎన్నబోయిన శ్రీను, నంబూరి సత్యనారాయణ, కోటి సైదారెడ్డి, బచ్చలకూరి శ్రీను, బాజా నాగేశ్వరరావు, మాదాసు ఆదామ్ పాల్గొన్నారు.

# ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందిస్తాం

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు

**మధిర, నవంబర్22(మనం న్యూస్):** దేశంలో ఎక్కడా లేనివిధంగా దళితుల కోసం వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు దళిత బంధు పథకాన్ని సృష్టించిన ఏకైక నాయకుడు కేసీఆర్ ని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. బుధవారం నాడు మధిర మండలంలోని అల్లినగరం బయ్యారం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, నిరంతరం విద్యుత్ సరఫరా, రైతన్నలకు ఉచిత విద్యుత్, ఆసరా పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ కేసీఆర్ గెలవాలన్నారు. మధిర ప్రజల ఓట్లతో గెలిచి తన స్వార్థ రాజకీయాల కోసమే పరిమితమయ్యే బట్టి విక్రమార్కకి ఈ ఎన్నికల్లో మధిర ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు అలానే కారు గుర్తుపై ఓటు వేసి ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీని మధిర లో గెలిపించుకుంటే నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావూరి.శ్రీను, రంగిశెట్టికోటేశ్వరరావు, గుర్రం రామారావు, రాయపట్నం సర్పంచి నంద్రు సుశీల,బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# భట్టి గెలుపుకోసం మల్లు నందిని, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ప్రచారం

**మధిర, నవంబర్22(మనం న్యూస్):** భట్టి విక్రమార్క విజయాన్ని కోరుకుంటూ మధిర మున్సిపాలిటీ 16 వవార్డులో గడప గడపకూ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. టిడిపి, కాంగ్రెస్ జండాలు చేతబూని, కాంగ్రెస్, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు భట్టి విక్రమార్కను గెలిపించాలి అంటూ నినాదాలు చేసారు. భట్టి సతీమణి, అమ్మ ఫౌండేషన్ ఛైర్మెన్ మల్లు నందిని, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, ఆరు సంక్షేమ గ్యారంటీ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను పంచిపెట్టి భట్టి కి ఓటు వేయాలని కోరారు. మహిళలకు నుదుట కుంకుమబొట్టు పెట్టి, భట్టి కి ఓటువేయాలని మల్లు నందిని అభ్యర్థించారు. టిడిపి నాయకులు మల్లాది హనుమంతరావు, వేమూరి సునీల్, జమ్ముల కోటేశ్వరరావు, చిన్నం స్వామి, కాంగ్రెస్ నాయకులు రంగా హనుమంతరావు, యన్నం కోటేశ్వరరావు, మిరియాల రమణ గుప్తా, కోనా ధని, రంగా శ్రీనివాసరావు, టివి రెడ్డి, మాదం ప్రసాదు, ఎర్రగుంట్ల రమేష్, పారుపల్లి విజయ్, కర్లపూడి వాసు, మునుగోటి వెంకటేశ్వర్లు, సందీప్, మహిళా నాయకురాలు మైనీడి అరుణ, కోనా సుచరిత తదితరులు భట్టి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అనారోగ్యంతో మరణించిన ఏఈఓ కుటుంబానికి ఆర్థిక సాయం

**కల్లూరు టౌన్ నవంబర్ 22(మనం న్యూస్):** వ్యవసాయ శాఖలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న జానపాటి కార్తీక్ అనారోగ్యంతో మరణించటం జరిగింది.బుధవారం దశదిన కర్మకు హాజరైన తోటి మిత్రులు కార్తీక్ చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఏఈఓ గా పని చేస్తూ మరణించిన తోటి మిత్రుని కుటుంబాన్ని ఆదుకోవాలనే సదుద్దేశంతో ఏఈఓ లు అందరూ కలసి కొంత డబ్బు సమకూర్చి చనిపోయిన రోజు మట్టి ఖర్చులకు 14 వేల రూపాయలు,దశదినకర్మ రోజు 57 వేల రూపాయలు,మొత్తం 71 వేల రూపాయలు జిల్లా ఏఈవోల సంఘం నాయకులు, గ్రామస్తుల సమక్షంలో కార్తీక్ కుటుంబానికి అందించి ఇకమీదట ఎటువంటి ఇబ్బందులు ఉన్నా మేమున్నామంటూ భరోసా కల్పించి ధైర్యంగా ఉండాలని కుటుంబాన్ని ఓదార్చారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ ల ఫోరం జిల్లా అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా,టీఎన్జీవోస్ కల్లూరు యూనిట్ అధ్యక్షులు సవర్జన్ పాల్,యూనిట్ సెక్రెటరీ నరేష్, ఏఈఓ యూనియన్ బాధ్యులు దీపక్ రెడ్డి,నాగేశ్వరావు, సైదులు,వెంకట నరసయ్య, ఎస్.కె హుస్సేన్ సాహెబ్, నాగరాజు,బిటియం కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ లోకి చేరికలు

**మధిర, నవంబర్ 22(మనం న్యూస్):** నియోజకవర్గంలోని ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు దృష్ట్యా టిడిపి నాయకత్వంపై వ్యతిరేకత రోజుకి పెరుగుతుంది. కొందరు టిడిపి పెద్దలు కాంగ్రెస్ నాయకుల నుండి పెద్ద ఎత్తున ముడుపులు తీసుకొని కింద స్థాయి కార్యకర్తలను కనీసం గౌరవించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ తరుణంలో మధిర మున్సిపాలిటీ పరిధిలోని 20 వ వార్డుకు చెందిన టిడిపి పార్టీ నుండి ముక్తవరపు చిన్న వెంకటేశ్వర్లు, చారి, నాగేశ్వరరావు, కృష్ణ టిఆర్ఎస్ పార్టీలో చేరారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ సంక్షేమ అభివృద్ధి పథకాలు బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ పాలన ఆకర్షితులై మధిర నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటు ఉండే నాయకుడు లింగాల కమల రాజును గెలిపించాలనే ఆకాంక్షతోనే పార్టీలో చేరుతున్నట్లు వారు తెలియజేశారు.





# లోక్యా తండా కి చెందిన 40 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**కూసుమంచి, నవంబర్ 22( మనం న్యూస్) :** కూసుమంచి మండలం లోక్యా తండా గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన40 కుటుంబాలు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో ,బి ఆర్ ఎస్ పార్టీలో చేరినారు.వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కందాల మాట్లాడుతూ, పార్టీలో జాయిన్ అయినా ప్రతివారికి ఎలక్షన్లు అయిన తర్వాత , సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జరుపుల బాలాజీ నాయక్ ,సర్పంచి గ్రామ పెద్దలు ,పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఖమ్మం వన్‌టౌన్..

(మొదటి పేజీ తరువాయి)

సోదరులందరూ నన్ను ఆశీర్వదించి మరొకసారి కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వన్ టౌన్ ప్రాంతం.. నా గుండె కాయ లాంటిది.సీఎం కేసీఆర్ హయాంలో రూ.3000 కోట్లు నిధులు తీసుకొచ్చిన... కేటీఆర్ ముఖ్యమంత్రి అయితే రూ.30 వేల కోట్ల నిధులతో ఖమ్మంను తీసుకొచ్చి బెస్ట్ సిటీగా చేస్తానన్నారు. మీ అజయన్నను మరొకసారి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావును గతంలో కేసిఆర్ పిలిచి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి కట్టబెడితే... నేడు ఆయననూ మోసం చేసిండు...మోసం చేసే వారిని ప్రజలు నమ్మరు.. వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# సిపిఎంకు పెరుగుతున్న ప్రజా మద్దతు

## మధిరలో త్రికోణ పోటీ ఉండబోతోంది
## సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్



**మధిర,నవంబర్22(మనం న్యూస్):**బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు పైన ప్రజల తీవ్రమైన అసంతృప్తి గా ఉన్నారు అని,ఆ అభ్యర్థుల పేర్లు చెప్తే ఆ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు కూడా డబ్బులు ఇవ్వకపోతే కనీసం కరపత్రాలు పంచే దిక్కు కూడా లేదని,నియోజకవర్గంలో సిపిఎం పార్టీకి ప్రజాధరణ పెరుగుతుందని అన్నారు.బుధవారం మధిర బోడెపుడి భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభకు కూడా డబ్బులు ఇచ్చి కూలీలను తీసుకెళ్లారు తప్ప తమలాగా స్వచ్ఛందంగా పార్టీ కోసం అంకితం గా పనిచేస్తూ మీటింగులకు హాజరైన ప్రజలు లేరని ,దీనికి కారణం ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకపోవడం: కేవలం కమిషన్ల కోసం కాంట్రాక్టర్ల కోసం పనులు చేయడం వాటిని అభివృద్ధి అని ప్రచారం చేయటం కాంగ్రెస్ టీఆర్ఎస్ లకు తెలిసిన రాజకీయాలు అని అన్నారు.సిపిఎం కు పెరుగుతున్న ప్రజాదరణతాను గత 20 రోజులుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంగా ప్రజలు సిపిఎం పార్టీ ఎమ్మెల్యేలు కామ్రేడ్ బోడపూడి వెంకటేశ్వరరావు కట్టా వెంకట నరసయ్య హయాంలో వచ్చిన ఇల్లు ఇళ్ల స్థలాలు మంచినీరు రోడ్లు డొంక రోడ్లు విద్యుత్ లైన్లు రేషన్ కార్డులు వంటి అవసరాలు తెలుసుకొని ప్రజా అవసరాలు తీర్చిన మహానుభావులను వారి వారసుడిగా నన్ను దీవిస్తున్నారని అన్నారు.15 సంవత్సరాలుగా బట్టి విక్రమార్క మాటలు, సినిమా డైలాగులు తప్ప మధిర ప్రజలకు ఉపయోగపడే పని ఒక్కటి చేయలేదని ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో ప్రజల మధ్య చిచ్చులు పెట్టి ఘర్షణలు చేయటంలో బట్టి విజయం సాధించాడని అన్నారు.జిల్లా పరిషత్ చైర్మన్ కమల్ రాజుకు నిత్యం పదవీ వ్యామోహం తప్ప ప్రజల అవసరాలు ఏమాత్రం పట్టవని జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఉండగా ఎమ్మెల్యే పదవి కోసం వెంపర్లాడటం సరైనది కాదు అని పదవి కోసం కమల రాజు సులువుగా పార్టీ మారుతాడని ఏమాత్రం నైతిక విలువ లేని వ్యక్తి అని అలాంటి వ్యక్తిని నమ్మి ఏ పార్టీ ఓట్లు వేయదని ప్రజలు అంటున్నట్లు తెలియజేశారు.జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఉపయోగించి ప్రజలకు ఏం సాధించి పెట్టాడు? ఎమ్మెల్యేగా గెలిపిస్తే నిజంగా బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటాడా? గ్యారెంటీ ఏమిటి అని ప్రశ్నించాడు.మధిర నియోజకవర్గంలో ఖమ్మం నుండి బోనకల్లు రోడ్లు సిరిపురం నుండి నెమలి రోడ్డు మరియు అంతర్గత రోడ్లు తీవ్రమైన ప్రమాదకరంగా ఉన్నాయని మడుపల్లి గ్రామాన్ని ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా బట్టి విక్రమార్క మున్సిపాలిటీలో కలిపితే లింగాల కమల రాజు గ్రామ పంచాయతీగా విడగొట్టామని ప్రచారం చేసి సంబరాలు చేయించి చేతులు దులుపుకున్నాడని అన్నారు.మడుపల్లినిగ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని ఉద్యమించిన సిపిఎం పార్టీ కార్యకర్తలు 12 మంది పై టిఆర్ఎస్ ప్రభుత్వం కేసు నమోదు చేసిందని అన్నారు.ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రస్తుత ఎమ్మెల్యే జిల్లా పరిషత్ చైర్మన్లు ఏం చేశారు ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు?ముఖ్యమంత్రి కేసీఆర్ తాను నిర్వహించిన సభలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను తీవ్రస్థాయిలో విమర్శించి మధిర లో మాత్రం బట్టి పై విమర్శలు చేయడానికి ఎందుకు వెనకడుగు వేశారని బట్టి విక్రమార్క పై అంత ప్రేమ ఎందుకని? అన్నారు.సిపిఎం పార్టీ అభ్యర్థిగా వాస్తవాలను వివరిస్తూ ప్రజలను ఆలోపింపజేసి స్వచ్ఛమైన రాజకీయాల వైపు నీతివంతమైన ప్రజాసేవ కోసం సిపిఎం మాత్రమే ఏకైక మార్గమని ప్రజల్లో నమ్మకం వచ్చిందని అన్నారు.కేవలం డబ్బు ఆర్భాటాలు ప్రచారాలతో కాంగ్రెస్ టిఆర్ఎస్ లో నెట్టుకొస్తున్నాయని అన్నారు.నీతివంతమైన రాజకీయాల కోసం సిపిఎం పార్టీని గెలిపించాలని మధిర నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతు రుణమాఫీ చేయకుండా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఈ హామీలు అమలు చేయని ప్రభుత్వంపై నోరు మెదపని ప్రతిపక్ష నాయకుడు సిపిఎం పార్టీ కార్యకర్తలనుసానుభూతిపరులపై దాడులుచేయించినందుకు ప్రజలు ఓట్లు వేస్తారా?ప్రజా సమస్యలపై ప్రశ్నించాల్సిన బట్టి విక్రమార్క పోరాడాల్సిన భ ట్టీ విక్రమార్క పోరాటాల్లో ఎందుకు లేడు?కేవలం కేసీఆర్ కి లొంగిపోయి పనిచేయడం వల్లనే అనే విషయంప్రజలుగమనించాలని. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే ఎర్రజెండా వారసుడు పాలడుగు భాస్కర్ ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు, పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు, పట్టణ కార్యదర్శి మండవ ఫణీంద్ర కుమారి ,మద్దాల ప్రభాకర్, తేలపోలు రాధాకృష్ణ, పడకంటి మురళి, వడ్రాణపు, మధు నాయుడు, శ్రీరాములు దోర్నాల విజయ్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పొంగులేటిని లక్ష మెజారిటీతో గెలిపించాలి
### ఓయూ జేఏసీ నేత శరత్ నాయక్



**నేలకొండపల్లి నవంబర్ 22 (మనం న్యూస్)ః** నేలకొండపల్లి పట్టణంలోని సీతారామ ఫంక్షన్ హాల్ లో గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ, ఓయూ జేఏసీ,తెలంగాణ నిరుద్యోగ జేఏసి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో జరగబోతున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ మరియు తెలంగాణ నిరుద్యోగ జేఏసీ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ జెఏసి నేత శరత్ నాయక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం 1400 మంది విద్యార్థి, నిరుద్యోగులు చేసిన త్యాగాలను కల్వకుంట్ల కుటుంబం మాత్రమే భోగాలు అనుభవిస్తుందని రెండుసార్లు అధికారం ఇచ్చిన ప్రజలను టిఆర్ఎస్ పార్టీ మోసం చేసిందని, గిరిజనులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలుపరచలేదని గిరిజనులకు మూడు ఎకరాలు భూమి ఇవ్వనీ ప్రభుత్వం, గిరిజన గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా చేయనీ ప్రభుత్వం, జీవో నెం.3 రద్దయిన దాని గురించి మాట్లాడనీ బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు నింపనీ బిఆర్ఎస్ ప్రభుత్వం, పోడు భూములకు పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వం , ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఇష్టం వచ్చినట్టు వేరే పథకాలకు కేటాయించినబిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ముఖం పెట్టుకొని గిరిజనులకు ఓట్లు అడుగుతున్నారని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ ప్రశ్నించారు,ఇచ్చిన హామీలను మరచి కమిషన్ల కోసం మాత్రమే ప్రభుత్వాన్ని నడుపుతూ పేపర్ లీకేజీలు, కాలేశ్వరం కమిషన్లు, లిక్కర్ స్కాములు, సాండ్ మాఫియా, మైనింగ్ మాఫియా లతో తెలంగాణ సంపదను దోచుకుంటూ రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పులో నెట్టేసి అవినీతి చేస్తూ ఒక్క కుటుంబం మాత్రమే బాగుపడిందని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ తెలిపారు, ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలు, ఆర్టీసీ కార్మికుల ఆత్మహత్యలు, ఉద్యోగ క్యాలెండర్ లేక నోటిఫికేషన్లు ఇవ్వక నిరుద్యోగుల ఆత్మహత్యలు, జీఓ 317 ద్వారా ఉద్యోగుల ఆత్మహత్యలు, రైతుల ఆత్మహత్యలు, గ్రూప్1 పేపర్ లీకేజీ,ఎంసెట్ పేపర్ లీకేజీలు, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వనాశనం చేసిన కుటుంబ పాలన నుండి తెలంగాణ తల్లి సంకెళ్లను విడిపించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. అవినీతి పాలనకు ఆత్మ గౌరవానికి మధ్యన జరుగుతున్న ఈ పోరాటంలో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం నిలబడే విధంగా కుటుంబ పాలన నుండి, నిరంకుశ, నియంతృత్వ పాలన నుండి నియంత పాలన నుండి,తెలంగాణను విముక్తి పరచాడానికి ప్రజలందరూ చైతన్యవంతులై కెసిఆర్ ను ప్రగతి భవన్ నుండి ఫామ్ హౌస్ కి పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్,ప్రధాన కార్యదర్శి విజయ్ నాయక్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, జిల్లా గిరిజన నాయకులు కొర్ర రమేష్ నాయక్, గిరిజన శక్తి పాలేరు నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ కిషోర్ నాయక్,గిరిజన నాయకులు ఉపేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేయండి
### పాలడుగు భాస్కర్ ను గెలిపించండి

**మధిర,నవంబర్22(మనం న్యూస్):** సిపిఎం పార్టీ మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ ను అత్యధిక మెజారిటీతో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని బుధ వారం మధిర మున్సిపాలిటీ 19వ వార్డు బంజారా కాలనీలో సిపిఎం పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శీలం. నరసింహారావు,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు,పట్టణ కార్యదర్శి ఫణింద్ర కుమారి, తేలబోలు రాధాకృష్ణ,పడకండి మురళి, టి రామ తులసమ్మ, రాజారావు విజయలక్ష్మి లు, విజయ్, పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలకు ప్రజలు సహకరించాలి
### ఎస్ఐ ఎండి ఉఫాతుల్ రఫీ



**మధిర, నవంబర్ 22 (మనం న్యూస్):** వాహనాల తనిఖీలకు ప్రజలు సహకరించాలని రూరల్ ఎస్సై మహమ్మద్ అపతాల్ రఫీ అన్నారు. బుధవారం ఎస్సై ఎండి ఉపాతుల్ రఫీ తన సిబ్బందితో కలిసి మాటూరు క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మద్యం డబ్బుల పంపిణీని అరికట్టేందుకు గాను అధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

## జీవనోపాధి కల్పిస్తున్న రాగి-జొన్న జావా కేంద్రం

### నిరుద్యోగలను ప్రభుత్వాలు ఆదుకొని జీవనోపాధి కల్పించాలి

**కూసుమంచి ,నవంబర్ 22(మనం న్యూస్ ) :** కూసుమంచి మండల కేంద్రంలో నిరుద్యోగులైన నలగాటి ప్రవీణ్ దంపతులు రాగి జొన్న జావా కేంద్రాలు ఏర్పాటు చేసుకొని , ప్రజలకు ఆరోగ్యపరమైన సమస్యలు ఉన్నవారికి , పుష్టికరమైన బలాన్ని ఇచ్చే రుచికరమైన జావలు అందిస్తున్నారు, ప్రతిరోజు ఉదయం ఆరు గంటల నుండి ప్రజలందరికీ అందుబాటులో రాగిజావ జొన్న జావా అందుబాటులో ఉంచుతున్నారు , ప్రజలు జావా కేంద్రం అందుబాటులో ఉండటంతో ఉదయమే వచ్చి జావ తాగి తమ ఆరోగ్యాన్ని శక్తివంతం చేసుకుంటూ , ఆరోగ్య సమస్యల నుండి కాపాడుకుంటున్నారు, ఈ సందర్భంగా నల్లగాటి ప్రవీణ్ దంపతులు మాట్లాడుతూ, మాలాంటి నిరుద్యోగులను ప్రభుత్వాలు ఆదుకునే ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు, ఈ జావా కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ప్రత్యేకంగా జావా కేంద్రం వద్ద ఆగి రాగిజావను త్రాగినారు, ఈ సందర్భంగా నలగాటి ప్రవీణ్ దంపతులను ఎమ్మెల్యే కందాల ఉపేందర్ అభినందించినారు ,ఇంత రుచికరమైన జావా చేయటం గొప్ప విషయం అని పొగిడినారు, భవిష్యత్తులో నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపినారు. ఈ జావా కేంద్రంలో రాగిఈ జావా కేంద్రంలో రాగిజావ గానీ జొన్న జావగానే ఆర్డర్స్ పై పార్సెల్ కూడా చేసే సౌకర్యం ప్యాకింగ్ చేసి ఇవ్వటం , జరుగుతుందని, కనుక ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నలగాడు ప్రవీణ్ దంపతులు ప్రజలను కోరారు.





# 20 ఏళ్లుగా ప్రజాసేవలోనే..!

### కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్ట రాగమయి

**కల్లూరు నవంబర్ 22( మనం న్యూస్):** 20 సంవత్సరాల నుండి డాక్టర్ వృత్తి రీత్యా, ఆశ స్వచ్ఛంద సేవా సంస్థ నుండి ప్రజలకు సేవలు అందిస్తున్నామని ప్రజలకు సేవ చేయడం మాకు కొత్తేమీ కాదని సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మట్టారాగమయి అన్నారు. ప్రచారంలో భాగంగా గోపాలదేవబోయినపల్లి, వాచ్యానాయక్ తండా, లింగాల,యర్రబోయినపల్లి, చెన్నూరు గ్రామాల్లో పర్యటించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో 75 సంవత్సరాల తర్వాత ఒక మహిళ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం వచ్చిందని ప్రజలు సహకరించి ఒక్క అవకాశం ఇస్తే నయవంచన లేకుండా ప్రజాసేవ చేస్తానని అన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో రాష్ట్రంలో కాంగ్రెస్ గ్యారంటీగా గెలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమం, అభివృద్ధి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వమని అన్నారు. తెలంగాణ ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ఇచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం అని, ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన తెలంగాణను ఎలా అభివృద్ధి పరచుకోవాలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలుసని అన్నారు. ప్రతి మహిళ హస్తం గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపిస్తే, ఆ గెలుపు నాది కాదని మహిళల విజయమని అన్నారు.మహిళల సంక్షేమం కోసం పెద్ద పీట వేస్తూ మ్యానిఫెస్టోలో ని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్, మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెల నెల 2500 అందిస్తుందని అన్నారు. ఇళ్ల లేని నిరుపేదలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, పెళ్లి చేసుకోనే యువతులకు కళ్యాణలక్ష్మి తో పాటు తులం బంగారం, అంబేద్కర్ అభయహస్తంతో 12 లక్షల రూపాయల దళిత బంధు వంటి అద్భుతమైన పథకాలతో కాంగ్రెస్ మేనిఫెస్టో రూపొందించబడిందని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ కు అమూల్యమైన ఓటు ముద్రను హస్తం గుర్తుపై వేసి సంక్షేమ పథకాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి చంద్రరావు, ఆత్తునూరి రంగా రెడ్డి, లక్కినేని కృష్ణ, సంఘం రామకృష్ణ, ఏనుగుల సత్యంబాబు,దేవరపల్లి మంగపతి,దేవరపల్లి వెంకటేశ్వరావు, మట్టూరి రామారావు, తాళ్ల వెంకటేశ్వర్లు,లోకేష్, పోట్రూ అర్జున్ రావు,పోట్రు చక్రి, బత్తుల రాము,పోట్రు సత్యం,కాకర్ల రంగారావు,దారా రంగా,ప్రభాకర్ చౌదరి, నోటి కృష్ణా రెడ్డి,సర్పంచ్ మోహన్ నాయక్, జినుగు భాస్కర రావు, చందూనాయక్, పంతులు, లక్ష్మణ్,నేపాల్,రేపాకుల రామకృష్ణ, మత్తి గోపాల్ అభిమానులు నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి అభ్యర్థిగా గెలిపించాలని కోరుతూ గడపగడపకు ప్రచారం

**కల్లూరు టౌన్ నవంబర్ 22 (మనం న్యూస్):** ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో సత్తుపల్లి నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తూ బుధవారం కల్లూరు , పాయపూర్, ముచ్చవరం, యజ్ఞ నారాయణపురం, చెన్నూరు ,చంద్రుపట్ల , జీడిబి పల్లి గ్రామాల్లో కల్లూరు బిజెపి మండల అధ్యక్షుడు గుమ్మా రామకృష్ణ ఆధ్వర్యంలోఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి మోడీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మేనిఫెస్టోను గెలిచిన ఆరు నెలలోనే అమలు చేస్తామని తెలిపారు అందులో భాగంగా మండలంలో ఉన్న రూరల్ గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ భాస్కర్ వీర్రాజు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఏ ఊరి నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్, కల్లూరి ప్రధాన కార్యదర్శి గుండపునేని అనిల్, జనసేన సాయిచంద్ అనూష, పరిశీలకులు కనగాల వెంకటరామయ్య, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షులు దేవల్ల విజయ తదితరులు పాల్గొన్నారు



## 8వ వార్డులో బీఆర్ఎస్ నేతల ప్రచారం

**సత్తుపల్లి టౌన్, నవంబర్ 22 ( మనం న్యూస్ ) :** బుధవారం ఎన్టీఆర్ నగర్ 8వార్డు లో సత్తుపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య గెలుపు కోసం చల్లగుండ్ల కృష్ణయ్య గడపగడపకు వెళ్లి గ్రామస్తులను కలిసి కారు గుర్తుపై ఓటు వేసి సండ్ర వెంకట వీరయ్యని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి – ఏన్కూరు ఎస్ఐ బాదావత్ రవి

**ఏన్కూరు, నవంబర్ 22(మనం న్యూస్):** ప్రతి పౌరుడు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ బాదావత్ రవికుమార్ కోరారు. గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై బుధవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఓటు హక్కు వినియోగించుకోవాలని పాఠశాలలో విద్యార్థులు పిరమిడ్ ఆకృతిలో ఏర్పడి అవగాహన కల్పించారు. ఏన్కూరు హైస్కూల్ నుంచి ప్రధాన కూడలి వరకు ప్లకార్డులు, జాతీయ జెండాలతో ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రదర్శన చేశారు. అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలతో ఓటు హక్కుపై చైతన్యం కల్పించారు. ఎస్ఐ రవికుమార్ మాట్లాడుతూ.. ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రలోభాలకు తలొగ్గకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో పౌరులంతా ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ గ్రామాల్లో ఓటర్లను ప్రభావితం చేస్తూ ప్రలోభాలకు గురిచేస్తే తమ దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సిస్టర్ బ్రిటో, సిస్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.








## పిండిప్రోలు గ్రామంలో కాంగ్రెస్ ఎన్నికల కార్యాలయం ప్రారంభం

### ప్రారంభించిన మండల జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్

**తిరుమలాయపాలెం నవంబర్ 20 (మనం న్యూస్):** గ్రామంలో పిండిప్రోలు గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కార్యాలయాన్ని ప్రారంభించిన జడ్పిటిసి బెల్లం శ్రీనివాసమండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ ఎదురుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని బుధవారం తిరుమల పాలెం జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక ప్రాజెక్టులు కట్టించిన గంట నెహ్రూ గాంధీ ఇందిరా గాంధీ వారికి ఆయన తెలిపారు కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ప్రతి గృహిణి కి 25 00 వేల రూపాయలురూపాయలు పాటు మహిళలకు బస్సు సౌకర్యం చార్జీ లేకుండా రాష్ట్రం మొత్తం ఉచితంగా ప్రయాణించవచ్చని ఆయన తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆర్ గ్యారంటీలను అధికారం రాగానే అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు పాలేరు నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో అఖండ విజయం చేకూర్చాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ గురవయ్య జాల నాగేశ్వరరావు రావూరి యాకూబ్ రావ్ చామకూరి రమేష్ మాజీ ఉపసర్పంచ్ రావిండ్లవెంకన్న రామిండ్ల సుధాకర్ చామకూరి నర్సయ్య పదముత్యం సంజీవరావు మేకల సత్యనారాయణ రామిండ్ల సుందర్ టి నాగేశ్వరరావు పూజల సహదేవ కామిండ్ల విజయరావు తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలలను పరిశీలించిన ఎఫ్ ఎల్ ఎన్ బృందం

**ఆళ్లపల్లి, నవంబర్ 22 (మనం న్యూస్) :** మండల పరిధిలో మర్కోడు, జాకరం, లక్ష్మీపురం పెద్ద వెంకటాపురం గ్రామాలలోని పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అదేశాల మేరకు సెక్టోరియల్ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలను వారి విద్యా



సమర్థ్యాలను పరిశీలించి ఎఫ్ ఆర్ ఎస్, ఏ పి పి ఎలా వినియోగించాలో తెలియజేసి తగు సూచనలు సూచించడం జరిగింది మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఈ సమీక్ష పై తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారులు సీఎంఓ సైదులు, ఏ ఎం ఓ నాగరాజశేఖర్, ఆళ్లపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, నోడల్ ఆఫీసర్ శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## అండర్-14 జిల్లా జట్టుకు క్రాంతి విద్యాలయం విద్యార్థి

**భద్రాచలం, నవంబర్ 22 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి అండర్-14 బాలుర క్రికెట్ జట్టుకు తమ విద్యార్థి నక్కా రిత్విక్ ఎంపికయ్యాడని క్రాంతి విద్యాలయం పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలో జరిగిన జిల్లా స్థాయి అండర్- 14 బాలుర క్రికెట్ జట్టు ఎంపికలో నక్కా రిత్విక్ స్థానం సంపాదించాడు .మంగళవారం పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్



మాట్లాడుతూ ఈ పోటీల్లో 100 మంది విద్యార్థులు ఎంపికలో పాల్గొన్నారని, రిత్విక్ ఈ జట్టులో స్థానం సంపాదించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. గతంలో కూడా పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు వివిధ రకాల రాష్ట్ర,జిల్లా పోటీల్లో ఎంపికైన విషయాన్ని గుర్తుచేశారు. తల్లిదండ్రులు తమ కుమారునికి సహకరించిన పాఠశాల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు . రిత్విక్కు ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరిక

**కరకగూడెం, నవంబర్ 22 (మనం న్యూస్) :** కరకగూడెం మండలం కన్నాయిగూడెం గ్రామపంచాయితీ సర్పంచ్, కోవిడ్-19 నేషనల్ అవార్డు గ్రహీత భూక్య భాగ్యలక్ష్మి-అర్జున్ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో,టీపీసీసీ ప్రచార కమిటీ కో చైర్మన్,మాజీ ఎంపీ



పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి సమక్షిత స్థానం కల్పిస్తామని పార్టీ అభివృద్ధి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సైనికుల పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, మండల నాయకులు భూక్య రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఒకే వ్యక్తి రెండు పెన్షన్లు పొందుతున్నారు

**భద్రాచలం, నవంబర్ 22 (మనంన్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులలో ఒక వ్యక్తి సర్వీస్ పెన్షన్ ఫ్యామిలీ పెన్షన్ (రెండు పెన్షన్లు పొందుతున్న వారికి) పొందుతున్న వారిలో కొందరికి అక్టోబర్ నెలలో ఫ్యామిలీ పెన్షన్ కి ఐదు పర్సెంట్ అయ్యార్ ఫ్యామిలీ పెన్షన్ లో



కలపబడలేదు అలాంటివారు ఎవరైనా ఉంటే ఆ పెన్షనరు వెంటనే ఫ్యామిలీ పెన్షన్ ఐడిని పొందుపరుచుతూ అయ్యారు అక్టోబర్ నెల యందు పెన్షన్ లో రాలేదని ధ్రువీకరించుకొని. అలా రానివారు వెంటనే ఫ్యామిలీ పెన్షన్ ఐడి నెంబర్ను తెలియపరుచుతూ భద్రాచలం ఎస్ టి ఓ కార్యాలయంలో సమర్పించినట్లయితే అక్టోబర్ నెల నుండిరావాల్సిన ఐ ఆర్ కలిపి వస్తుంది. గావున భద్రాచలం ఎస్టీఒ పరిధిలోని వారు ఎస్టీఒ భద్రా చలం వారికి లేదా భద్రా చలం ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయము లోసమర్పించ వలసినదిగా కోరుతున్నాము ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. కోశాధికారి డి కృష్ణమూర్తి. గౌరవ అధ్యక్షులు వై మంగయ్య. ఉపాధ్యక్షులుఎస్ రాజబాబు. కార్యదర్శి టి శివ ప్రసాద్. ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి. నాయకులు బి రాజు. నాలం సత్యనారాయణ. ఉపాధ్యక్షులు గోర్స మురళీకృష్ణ బందు వెంకటేశ్వరరావు అధ్యక్షులు ఆల్ పెన్షన్లు అసోసియేషన్ భద్రాచలం. కేఎస్ఎల్ వి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డి కృష్ణమూర్తి. కోశాధికారి ఆల్ పెన్షనర్ అసోసియేషన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే తపాలా సేవలు

### పోస్టల్ డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో ఐపీఓ సుచెందర్

### పోస్టల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్న డాక్టర్ చెన్న సత్యనారాయణ

**బూర్గంపహాడ్, నవంబర్ 22 (మనం న్యూస్) :** పోస్టల్ సేవలు, పొదుపు, బీమా సేవలను సద్వినియోగం చేసుకుంటే వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఏర్పడుతుందని, ఇంటి వద్దకే పోస్టల్ సేవలను కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా తీసుకొని వస్తుందని పోస్టల్ ఐపీఓ సుచెందేర్ అన్నారు. బూర్గంపహాడ్ సబ్ ఆఫీస్ లో ఆనందరావు సబ్ పోస్ట్ మాస్టర్ అధ్యక్షతన పోస్టల్ డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు.. పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి మండలం నుండి ప్రజలు హాజరయ్యారు. పోస్టల్ శాఖ ద్వారా అందించే సేవలను ఐపీఓ సుచెంధర్ వివరించారు. ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి ఖాతా 250 రూపాయలతో ప్రారంభించవచ్చని,1లక్ష 50 వేలు మించకుండా పొదుపు చేసుకోవచ్చన్నారు. వీటితోపాటు టైం డిపాజిట్, రికరింగ్ డిపాజిట్, మంత్లీ ఇన్కమ్ స్కీం, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీం, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, కిసాన్ వికాస పత్రం, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్, సేవింగ్ బ్యాంక్ అకౌంట్, ఐపిపిబి ,ఇన్సూరెన్స్ సేవల గురించి వివరించారు.ప్రతి ఒక్కరికి ఆధార్ తప్పనిసరిగా మారిన నేపథ్యంలో ప్రజల ఇంటి వద్దకే వెళ్లి ఆధార్ సేవలు అందించాలని తపాలా శాఖ నిర్ణయించిందన్నారు. 399 రూపాయలు చెల్లిస్తే 10 లక్షల రూపాయల ప్రమాద బీమా సైతం పోస్టల్ కార్యాలయాల్లో అందుబాటులో ఉందని తెలియజేశారు. అనంతరం ప్రత్యేక



ఆహ్వానితులు డాక్టర్ చెన్న%ళి% సత్యనారాయణ మాట్లాడుతూ పోస్టల్ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీలో పోస్టల్ కార్యాలయాలను ప్రారంభించిందని ఈ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బూర్గంపహాడ్ పోస్ట్ ఆఫీస్ సుమారుగా 90 సంవత్సరాల చరిత్ర కలిగిందని తెలియజేశారు పోస్టల్ కార్యాలయాల్లో బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని అకౌంట్ కావాలంటే పోస్ట్ ఆఫీస్ కి వెళ్లి తీసుకోవచ్చు అన్నారు. అనంతరం పోస్టల్ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ చెన్న సత్యనారాయణ ని సన్మానించారు. ఈ సమావేశంలో ఎంవోలు సుధీర్, పోస్ట్ మ్యాన్ రాజేంద్ర బూర్గంపహాడ్ పోస్ట్ మాస్టర్ ఆనందరావు, పోస్టల్ ఉద్యోగులు సరస్వతి, అరుణ, కల్పన, స్నేహ, మౌనిక, పుల్లయ్య, చిట్టి బాబు, కళ్యాణ్, అంజి, పవన్, వంశీ, వినయ్, దేవేందర్, సతీష్, సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ప్రచారహోరు: కాంగ్రెస్, బిఆర్ఎస్ బేజారు

**భద్రాచలం నవంబర్ 22 (మనంన్యూస్) :** భద్రాచలం పట్టణంలో సిపిఎం అభ్యర్థి కారం పుల్లయ్య విస్తృత ప్రచారం భద్రాచలం నియోజకవర్గం లో సిపిఎం అభ్యర్థి కామ్రేడ్ కారం పుల్లయ్య గెలుపు కోసం సిపిఎం శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సిపిఎం అభ్యర్థి కారం పుల్లయ్య భద్రాచలం పట్టణంలో డోర్ టు డోర్ వెళ్లి ఓటర్లను కలిసి తనకు సహకరించాలని, సిపిఎం కు ఓటు వేయాలని కోరుతున్నారు. పట్టణంలోని వ్యాపార వర్గాలను కలిసి తనను ఆశీర్వదించాలని అసెంబ్లీకి పంపించే విధంగా కృషి చేయాలని అభ్యర్థించారు.



పుల్లయ్య ప్రచారానికి విశేషమైన ఆదరణ లభిస్తుంది. ఇప్పటికే అన్ని బూతులలోని ఓటర్లను రెండు పర్యాయాలు సిపిఎం కార్యకర్తలు కలిసి ప్రచారం నిర్వహించారు. పట్టణంలో మునుబోతుల చెరువు కాలనీలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన స్ట్రీట్ మీటింగ్లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడుతూ భద్రాచలం అభివృద్ధికి కాంగ్రెస్ వారు గాని టిఆర్ఎస్ వారు గాని చేసింది ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. భద్రాచలం అభివృద్ధికి ఇసుమంత కూడా భాగస్వామ్యం లేని పార్టీలు నేడు ఓట్ల కోసం ప్రజల వద్దకు వస్తున్నారని ప్రజలు వారిని నిలదీయాలని అన్నారు. నియోజకవర్గంలో ఓట్లు అడిగే హక్కు సిపిఎం కు మాత్రమే ఉందని అన్నారు. గడిచిన 35 ఏండ్ల కాలంలో సిపిఎం ప్రజా ప్రతినిధులు చేసిన అభివృద్ధి తప్ప మరి ఏ పార్టీ అభివృద్ధికి కృషి చేయలేదని విమర్శించారు. సిపిఎం కృషి ఫలితంగా అనేక ఆవాస ప్రాంతాలు, కాలనీలు పట్టణంలో ఏర్పడ్డాయని ఆయన గుర్తు చేశారు. రానున్న కాలంలో భద్రాచలం సమస్యలు పరిష్కారం కావాలన్నా ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా సిపిఎం అభ్యర్థి కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు. ఈ ప్రచార క్యాంపెయిన్లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బుక్యా రమేష్,ఎం రేణుక సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, పి సంతోష్ కుమార్, యన్. లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి యు జ్యోతి లక్ష్మి కాంత్, ఏస్. డి.ఫిరోజ్, జీవనజ్యోతి, కుంజ శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, రత్నం, చేగుండి శ్రీనివాస్, సత్య, ఎస్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఎమ్మెల్యే సుడిగాలి ప్రచారం

**భద్రాచలం, నవంబర్ 22 (మనం న్యూస్) :** భద్రాచలం పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య బుధవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నేతల ఇళ్లకు వెళ్లి వారిని పలకరించారు. అంతేకాకుండా పట్టణంలోని తాతగుడి సెంటర్లో హోటళ్లకు వేసి పెసరట్టు వేసి, టీ తయారు చేసి హోటల్ యజమానులను, వారి కుటుంబ సభ్యులను ఓట్లు అభ్యర్థించారు. కంప్యూటర్ కోచింగ్ సెంటర్లో కోచింగ్ నేర్చుకుంటున్న విద్యార్థులను





పలకరించారు. ఇస్త్రీ కార్మికుల వద్దకు వెళ్లి బట్టలు ఇస్త్రీ చేసి ఓట్ల అభ్యర్థించారు. సెలూన్ షాపులో కూడా గడ్డం చేసి మరీ ఓట్ల అభ్యర్థించారు. రిక్షా, ఆటో తోలి కార్మికులను ఉల్లాసపరిచారు. టైలర్ లను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ... రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని, ఇక్కడ కాంగ్రెస్ ను మళ్ళీ గెలిపించుకోవడం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధిని కాంక్షిద్దామని అన్నారు. భద్రాచలం ప్రగతి కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ చక్కని మేనిఫెస్టో తయారు చేసిందని, ఇందిరమ్మ రాజ్యం వచ్చాక మేనిఫెస్టో అమలు ద్వారా... పేదల సంక్షేమం సిద్ధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు మాజీ ఎమ్మెల్యే స్వామి, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ల నరేష్, ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షుడు చింతిరాల రవికుమార్, భద్రాచలం గ్రంథాలయం మాజీ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైధిలి రెడ్డి, ఎన్ఎస్యూఐ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు సరెళ్ల వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జారే ప్రచారంలో జన ప్రభంజనం





**దమ్మపేట, నవంబర్ 22 (మనంన్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని తెలుగుదేశం సిపిఐ వైయస్సార్ టిపి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి జారే ఆదినారాయణ బుధవారం నాడు జరిగిన ర్యాలీలో మొండి వర్రే శ్రీరాంపురం సరోజినాపురం తొట్టి పంపు మొద్దుల గూడెం తాటి సుబ్బన్న గూడెం నాగుపల్లి గ్రామాల్లో జారే ఆదినారాయణ కు జనం నీరాజనం పలికారు ఎటు చూసినా బైక్లు కార్లు ఆటోలతో ర్యాలీ నిర్వహించడమే కాకుండా ర్యాలీ జరిగిన ప్రతి చోట పూలతో ఘన స్వాగతం పలికారు అలాగే ఈ ర్యాలీ చూస్తే ఖచ్చితంగా విజయం సాధించే అవకాశం ఉంది అని పలువురు చర్చించుకుంటున్నారు అలాగే మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో జనాల్లో ఇంత మంచి స్పందన కనిపిస్తుందని విశ్లేషకుల అభిప్రాయం అదేవిధంగా జారే ఆదినారాయణ గత మూడు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఆరోగ్యం బాగా లేని వారికి హాస్పటల్కి తీసుకువెళ్లి వారికి రోగం అయ్యేంతవరకు దగ్గరుండి సొంత మనిషిలా చూసుకోవడం అలాగే ప్రతి ఒక్కరికి తలలో నాలుకలా మారి ప్రజలతో మమేకమై మీకు నేనున్నానంటూ హామీలు ఇస్తూ ప్రతి సమస్యను నేను తీరుస్తాను అని దూసుకుపోవటంతో ఆయనకు సానుకూలంగా మారింది అలాగే జారే ఆదినారాయణ నినాదం ఒక్కసారి నాకు ఓటు వేసి గెలిపించండి మీకు సేవకుడిలా పని చేస్తాను అని అడిగే తీరు చూస్తే ప్రతి ఒక్కరు స్పందించడం జరుగుతుంది అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో గత పది సంవత్సరాలుగా ఎన్నడూ కనపడని ఉత్సాహం కార్యకర్తల్లో కనిపిస్తా ఉంది ర్యాలీలో భాగంగా పలుచోట్ల ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ కొలువును వదిలి ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానని నాకు అందరూ సమానమని ఏ ఒక్కరి పక్షాన నేను పని చేయనని నాకు అందరు సమానమేనని నాపై కొందరు కావాలని కొందరికే పని చేస్తాను అని నాపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు అలాగే ప్రజలకు సేవ చేయడమే నా తక్షణ కర్తవ్యం అని పదవి ఉన్నా లేకపోయినా గత మూడు సంవత్సరాలుగా ప్రజాసేవ చేస్తున్నానని నా జీవితాంతం ప్రజాసేవకే అంకితం చేస్తానని ఆయన అన్నారు ఈ ర్యాలీలో రావు గంగాధర్ రావు పందు బాబు ఎర్ర గొర్ల రాదయ్య కె వి సత్యనారాయణ యువ నాయకుడు గోపి శాస్త్రి దొడ్డ భాస్కరరావు సాయిల నరసింహారావు కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రేగా గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం





**కరకగూడెం, నవంబర్ 22 (మనం న్యూస్) :** కరకగూడెం మండలంలోని గొల్లగూడెం, తుమ్మలగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సంపేట కాలనీ, వెంకట్రాంపురం, బర్లగూడెం, రఘునాధపాలెం, తుమ్మలగూడెం, గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ రేగా కాళిక ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కర్యాక్రమాన్ని ఉదేశించి ఆమె మాట్లాడుతూ. కారు గుర్తుకు ఓటువేసి అధిక మెజారిటీ తో గెలిపించాలని, బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి సంక్షేమ పథకాలను రైతుబంధు, రైతు బీమా, రైతు రుణమాఫీ,24 గంటల కరెంటు, గృహలక్ష్మి, షాదిముబారక్, ఆసరా పెన్షన్లు, కుల వృత్తులకు ఆర్థిక సాయం, చేపల పంపిణీ సిసి రోడ్లు, బ్రిడ్జిలు, దళిత బంధు, రూపాయి కిలో బియ్యం, బతుకమ్మ చీరలు, పెన్షన్లు, ఇలాంటి మరెన్నో పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరకగూడెం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుల. రావుల సోమయ్య. గుడ్ల రంజిత్, కరకగూడెం బూత్ ఇంచార్జి. చిట్టి సతీష్ కుమార్. ఎస్సీ సెల్ అధ్యక్షులు. నిట్ట. ఏడుకొండలు సీనియర్ నాయకులు రావుల కనకయ్య,సీనియర్ నాయకులు రేగా సత్యనారాయణ సోషల్ మీడియా అధ్యక్షులు చిట్టిమల్ల, ప్రవీణ్ సోషల్ మీడియా వారియర్ గిద్దె సాయికిరణ్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## పినపాక గడ్డ పై ఎగిరేది కాంగ్రెస్ జెండానే..

-ఐక్యమత్యంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు నీ గెలిపించాలి..

-కూటమి నాయకులు..పుల్లారెడ్డి, సోదెం కుటుంబరావు,వట్టం నారాయణ దొర,పోటు రంగారావు..



**కరకగూడెం, నవంబర్ 22 (మనం న్యూస్) :** కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అధ్యక్షతన మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ పినపాక నియోజకవర్గ కార్యదర్శి పుల్లారెడ్డి, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాఅధ్యక్షులు సోదెం కుటుంబరావు,టిడిపి పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు వట్టం నారాయణ దొర, టిఎన్టియుసి అధ్యక్షులు పోటు రంగారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పినపాక నియోజకవర్గ గడ్డమీద ఎగిరే జెండా కాంగ్రెస్ పార్టీ జెండా నేనని తెలిపారు. కాంగ్రెస్ ఓట్ల తో గెలిచిన స్థానిక ఎమ్మెల్యే, తల్లి పాలు త్రాగి రొమ్ము గుద్ది నట్టు కాంగ్రెస్ పార్టీని ప్రజలను మోసం చేశారని దీనిని నియోజకవర్గ ప్రజలు ఎంత మాత్రం మరచిపోరని దీనికి సమాధానం వచ్చే ఎన్నికల్లో చూపిస్తారని అన్నారు. బిఆర్ఎస్ నాయకుల గుండెల్లో భయం పట్టుకుందని అక్రమంగా సంపాదించిన డబ్బుతో నాయకుల్ని కొనుకుంటున్నారని,బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసపూరిత హామీలతో ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నరని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ కుటుంబ పాలనతో అప్పుల పాలయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కాం, లీక్ ల స్కామ్ తో రాష్ట్ర ప్రతిష్టను భ్రష్టు పట్టించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వాన్నిదే అని ఏద్దేవ చేశారు. తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రకటించారని అన్నారు. పినపాక నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్, సిపిఐ, టిడిపి, వైయస్సార్టీపీ, టీజేఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉండి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ పార్టీ కార్యదర్శి వంగరి సతీష్, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు సిరి శెట్టి కమలాకర్, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, మహిళా అధ్యక్షురాలు చందా వెంకటరత్నమ్మ, మండల నాయకులు ఎర్ర సురేష్, జలగం కృష్ణ, షేక్ రఫీ, దంచనాల రాము, కాంగ్రెస్ సిపిఐ టిడిపి పార్టీల జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు అనుబంధ సంఘాలు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# కుండ గుర్తుపై ఓటు వేసి మోకాళ్ళ కృష్ణ ని గెలిపించండి

**ఇల్లందు, నవంబరు 22 (మనం న్యూస్) :** ఇల్లందు నియోజకవర్గ సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణ కుండ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని బుధవారం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్ ఆవునూరి మధు, న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, పిఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ వి.సంధ్య, న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఝాన్సీ, జేవీ చలపతిరావు, నియోజకవర్గ ఎన్నికలకు కన్వీనర్ జె.సీతారామయ్య ఓటర్లకు పిలుపునిచ్చారు. ఇల్లందు పట్టణ ప్రధాన రహదారుల లో నిర్వహించిన రోడ్డు షో కార్నర్ మీటింగ్ లలో వారు పాల్గొని ప్రసంగిస్తూసిపిఐ



(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో లక్షలాది ఎకరాలు పోడు భూములు నరికించి ఆదివాసి గిరిజన గిరిజనేతరుల రక్షణ కొరకు కోట్లాదిందని వారన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల హక్కుల కోసం, మౌలిక సదుపాయాల కొరకు ప్రభుత్వాలపై ఎన్నో ఉద్యమాలు చేసి విజయం సాధించి పేద ప్రజలకు అండదండగా ఉంటూ పోరాటాలు నిర్వహించిన పార్టీ సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ మాత్రమే అన్నారు. అటువంటి పార్టీ నుంచి మూడుసార్లు మాణిక్యారం సర్పంచిగా ఎన్నికైన మచ్చలేని మంచి మనిషి, నిజాయితీపరుడు కామ్రేడ్ మోకాళ్ల కృష్ణ ను పోటీలో నిలిపిందని కామ్రేడ్ మోకాళ్ళ కృష్ణ కుండ గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అధికారం, డబ్బు, మద్యం, మాంసానికి అమ్ముడు పోకుండా ప్రజలు విజ్ఞతతో మీ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. నీతికి నిజాయితీకి మారుపేరైన కామ్రేడ్ మోకాళ్ళ కృష్ణ కుండ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా వారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర, జిల్లా,డివిజన్, మండల నాయకులతో పాటు వివిధ ప్రజా సంఘాల, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## బిసివై పార్టీ జాతీయ అధ్యక్షుడు భద్రాద్రి పర్యటన

**భద్రాచలం, నవంబర్ 22 (మనంన్యూస్) :** భారత చైతన్య యోజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ 24వ తారీఖున భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించనున్నారు. శుక్రవారం ఉదయం భద్రాచలం చేరుకొని ఎనిమిది గంటలకు రామాలయ దర్శనం అనంతరం తెలంగాణ టూరిజం హోల్ నందు విలేకరుల సమావేశం కలదు. కావున నవ సమాజ స్థాపన కోసం ఏర్పడిన భారత చైతన్య యువజన పార్టీ అభిమానులు అభ్యుదయ భావాలు కలిగిన వారు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నాను. భారత చైతన్య యువజన పార్టీ భద్రాచలం శాసనసభ నియోజకవర్గ అభ్యర్థి. పూనెం ప్రదీప్ కుమార్.



## బిఆర్ఎస్ ని నమ్మద్దు: రేణుక చౌదరి





**దమ్మపేట, నవంబర్ 22 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నాచారం గ్రామంలో జరిగిన రోడ్ షోలో మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రేణుక చౌదరి వస్తుంది అంటే టిఆర్ఎస్ గుండెల్లో గుబులు మొదలవుతుందని ఆమె అన్నారు అలాగే టిఆర్ఎస్ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని ప్రజలందరినీ మోసం చేశారని ఆమె అన్నారు ప్రతిష్టంగా పరీక్షలు నిర్వహించలేక విద్యార్థుల భవిష్యత్తు పాడు చేసిన ప్రభుత్వం అని అలాగే కౌలు రైతుల గురించి పట్టించుకునే నాధుడే లేడని దళిత బంధు పేర్లతో 3 లక్షల రూపాయలు కాల్ చేసారని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రతి ఒక్కరికి ఇందిర ఈళ్లు వస్తాయని గద్ద ముక్కు ముఖ్యమంత్రిని నమ్మొద్దని  ఆమె అన్నారు అలాగే రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అందులో ఎవరికి సందేహం లేదని మళ్ళా గెలిచిన తర్వాత మీ సంబరాల్లో పాల్గొంటారని అలాగే జారే ఆదినారాయణ చాలా మంచి వ్యక్తిని తప్పనిసరిగా హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో జారే ఆదినారాయణ గెలిపించాలని ఆమె కోరారు రేణుక చౌదరి రోడ్ షోలో వేలాది మంది  కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## కొత్తగూడెం జిల్లా న్యాయవాదులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న వనమా వెంకటేశ్వరావు





**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 22 (మనం ప్రతినిధి) :** కొత్తగూడెం జిల్లా న్యాయవాదులతో బుధవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో బిఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనమా న్యాయవాదులను పేరు పేరునా ఆత్మీయంగా పలకరించి మాట్లాడారు . న్యాయవాదుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషిచేసిందని, బీఆర్ఎస్ అధికారంలో న్యాయవాదుల సంక్షేమానికి వంద కోట్లు కేటాయించిందని, మళ్ళి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెస్తే న్యాయవాదుల సంక్షేమనిది ఐదు వందల కోట్లకు పెంచుతామని, న్యాయవాదులకు రెండు లక్షల హెల్త్ స్కీం తెచ్చిందే బీఆర్ఎస్ ప్రభుత్వమని, ఇప్పుడు తిరిగి అధికారంలోకి వస్తే హెల్త్ స్కీం ఐదు లక్షలకు పెంచుతామని, న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు కేటాయించాడనికి, దురదృష్టవశాత్తు మరణిస్తే ప్రభుత్వం నుండి నాలుగు లక్షలు కేటాయించామడానికి కృషి చేస్తాం, పెండింగ్లో ఉన్న  ఎపిపి పోస్టుల కొరకు జీఓ జారీ చేసి త్వరలో పోస్టులకొరకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని, ఇలా న్యాయవాదుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పడుతుందని, రాబోయే ఎన్నికల్లో అన్ని వేళల్లో మీకు అందుబాటులో ఉండే తనకు మద్దతు తెలిపి కారు గుర్తుకు ఓటు వెయ్యాలని వనమా న్యాయవాదులను కోరారు.

# పనిచేయడం తప్ప మాటలు చెప్పలేదు





- బిఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు
- ప్రజలే నా ఊపిరి... ప్రజా సేవే నా ధ్యేయం
- పాల్వంచ కొత్తగూడెంలను జంట నగరాలుగా తీర్చిదిద్దుతా
- పట్టణాల అభివృద్ధి ఒక బిఆర్ఎస్కే సాధ్యం
- అన్ని వర్గాల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం
- బిఆర్ఎస్  గెలిస్తేనే పథకాలు అందుతాయి
- ఎన్నికల ప్రచారంలో వనమా, ఎడవల్లి, కోనేరు

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 22 (మనం ప్రతినిధి) :** నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేయడమే తప్ప ఏనాడు మోసపూరితపు, మాయమాటలు చెప్పలేదని తనను ఆదరించి గెలిపించిన ల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నానని ఈ ఎన్నికల్లో సైతం తనను ఆదరించాలని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పాల్వంచ పట్టణంలోని ఇందిరా కాలనీ, హమాలీ కాలనీ,వనమా కాలనీ, జయమ్మ కాలనీ, వికలాంగుల కాలనీ, శివానగర్,దమ్మపేట  సెంటర్, అయ్యప్ప నగర్, నెహ్రూ నగర్,బాలాజీ నగర్,వెంకటేశ్వర హిల్స్ కాలనీ,కాంట్రాక్టర్స్ కాలనీలలో ప్రస్తుత ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజల కార్యక్రమాల్లో భాగంగా వివిధ ప్రాంతాల్లో జరిగిన సభల్లో కొత్తగూడెం నియోజకవర్గ బి ఆర్ ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు తో పాటు రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణ లో మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల తోపాటు అన్ని వర్గాల అభివృద్ధి కేసీఆర్ లక్ష్మన్నారు. ఆదిశ గాని అనేక పథకాలను ప్రవేశపెట్టి ఆర్థికంగా ప్రజలు ఎదిగేందుకు ఎంతగానో దోహదపడుతున్నారని అన్నారు. ఆ పథకాలు ప్రతి ఇంటికి రావాలి అంటే తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడాలని, కొత్తగూడెం నియోజకవర్గంలో వనమా వెంకటేశ్వరరావు గెలవాలన్నారు. ఇతర పార్టీలు ఏవి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కొత్తగూడెం నియోజకవర్గంలో గెలిచిన ప్రస్తుతం బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను రద్దు చేస్తారని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. పట్టణాల అభివృద్ధి ఒక బి ఆర్ ఎస్ తోనే సాధ్యమన్నారు. పాల్వంచ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానని అడుగడుగునా తన అభివృద్ధి పథకాల శిలాఫలకాలు కనిపిస్తాయి అన్నారు. తను చేసిన అభివృద్ధిని చూసి ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. పాల్వంచ కొత్తగూడెంలను జంట నగరాలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆ కల సహకారం కావాలి అంటే  ఈ ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో ఇప్పించాలని పిలుపునిచ్చారు. ప్రజలే తన ఊపిరి అని ప్రజాసేవే తన ధ్యేయమని ఊపిరి ఉన్నంతవరకు కొత్తగూడెం ప్రజలు,అభివృద్ధి కోసమే ఆలోచిస్తానని అన్నారు. అభివృద్ధి లేక అనేక సంవత్సరాలు జంగాలలో రాష్ట్రం వెనుకబడి ఉందని ముఖ్యమంత్రి కెసిఆర్ వచ్చాక రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగడంతో పాటు అందరికీ ఉపాధి కలుగుతుందన్నారు. అభివృద్ధి మరింత జరగాలంటే మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ కావాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా నియోజకవర్గం అభివృద్ధికి తనను గెలిపించి సహకరించాలని కోరారు.  ఈ ప్రచార కార్యక్రమంలో బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులతో పాటు నాయకులు ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇండస్ట్రియల్ ఏరియాలో పరిశ్రమలు కరువు





- బీఎస్పీ కి అవకాశం ఇస్తే పరిశ్రమలు తీసుకొస్తాం
- మహిళలకు కుటీర పరిశ్రమలు
- బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గం అభ్యర్థి కామేష్

**భద్రాద్రి, కొత్తగూడెం నవంబర్ 22 (మనం ప్రతినిధి) :** కొత్తగూడెం పారిశ్రామిక ప్రాంతంగా గుర్తించిన ఇండస్ట్రియల్ ఏరియాలో గత 20 సంవత్సరాలుగా ఒక్క పరిశ్రమ వచ్చిన దాఖలాలు లేవని బీఎస్పి కొత్తగూడెం నియోజకవర్గం అభ్యర్థి కామేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మన కొత్తగూడెం మన కామేష్ కార్యక్రమంలో భాగంగా బుధవారం చుంచుపల్లి మండలంలో ప్రచారాన్ని ముగించుకొని ఇండస్ట్రియల్ ఏరియాలో ప్రచారాన్ని కొనసాగించారు. బీఎస్పి అభ్యర్థి కామేష్ ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా రామాంజనేయ కాలనీ, వెంకటేశ్వర కాలనీ,ఇండస్ట్రియల్ ఏరియా, శేషగిరి నగర్ కు విచ్చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున మహిళలు,యువకులు విచ్చేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో పరిశ్రమలు లేక యువశక్తి నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.మహిళలకు సైతం కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసి వారిని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేసేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గత అనేక సంవత్సరాలుగా పాలన సాగించిన ఏ ఒక్క ప్రజా ప్రతినిధి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం విషయంలో మహిళలు ఎదిగే విషయంలో ఏ విధమైన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఒక్కసారి బీఎస్పీకి అవకాశం కల్పిస్తే తప్పకుండా నియోజకవర్గ రూపురేఖలను మార్చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల జీవన ప్రమాణాలను పెంచడంతోపాటు వారి ఆర్థిక పురాభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.పార్టీలు పాలకులు ప్రజాప్రతినిధులు మారుతున్న కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.విజ్ఞులైన ప్రజలు ఒక్కసారి ఆలోచించి తనకు అవకాశం కల్పించాలని కోరారు.రానున్న ఎన్నికల్లో బీఎస్పీ పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జజిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,చుంచుపల్లి మండల అధ్యక్షుడు నాని, వినయ్, యాకూబ్, అల్లావుద్దీన్, మణి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వం

**- టిఆర్ఎస్, కుటుంబ పార్టీ**

**- కాంగ్రెస్ ఎస్సీ. ఎస్టీ. బీసీల వ్యతిరేక పార్టీ**

**- ఈటెల రాజేందర్**





**ఇల్లందు, నవంబర్ 22 (మనం న్యూస్) :** ఇల్లందు జే కే సింగరేణి స్కూల్ గ్రౌండ్లో బుధవారం ఇల్లందు బీజేపీ నాయకులు ఆధ్వర్యంలో బిజెపి విజయసంకల్ప భారీ బహిరంగ సభ. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఇల్లందు నియోజకవర్గ ఎలక్షన్ కమిటీ చైర్మన్ మన అందరి ఆశాజ్యోతి ఈటల రాజేందర్ కి స్వాగతం సుస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడతూ ఇల్లందు ప్రజలు రవీంద్రనాథ్ లాంటి మేధాసంబంధిని రవీంద్ర నాయక్ లాంటీ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అపారమైన నాయకుడు రవీంద్ర నాయక్ ని గెలిపించాలని చెప్పి మీకు రెండు మాటలు చెప్పడానికి వచ్చిన నా ఇల్లందు ఆడబిడ్డలకు మా అన్నదమ్ములకు మా ప్రశ్నలు అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్న ఇల్లందు బీజేపీ అభ్యర్థి రవీంద్ర నాయకులు ఘనమైన మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు . ఇల్లందు సింగరేణి సిరుల తల్లి పుట్టిల్లు ఈ గడ్డమీద సింగరేణి కార్మికులు తమ ప్రాణాన్ని పణంగా పెట్టి ఈ దేశానికి రాష్ట్రానికి వెలుగునిచ్చే శ్రమజీవులు బిడ్డలు సింగరేణి కార్మికులు ఆ సింగరేణి కార్మికులు అనేక సమస్యల పరిష్కారాలను కోరుతున్నారు. సింగరేణి కార్మికులకు కూడా ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలి క్షణం క్షణం భయం భయం దినదిన గండం నూరేళ్ల ఆయుషుల వారి జీవితాలను పణంగా పెట్టి బొగ్గు బావిలోకి వెళ్లి వారి నెత్తురు ను చెమటగా మార్చి భావితరాల కు బాసట వేయడానికి శ్రమ పడుతున్న శ్రమజీవులకు ఇన్కమ్ టాక్స్ వేయటం సరైన విధానం కాదని ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తామని పేర్కొన్నారు. బిజెపి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇల్లందు నియోజకవర్గంలో నాకు బాగా అనుబంధం కానీ కొన్ని కారణాల చేత ఇల్లందు రాకపోకల్లో దూరం ఏర్పడింది కెసిఆర్ సీతారామ ప్రాజెక్టు ను ఇల్లందు మీదిగా బయ్యారం పెద్ద చెరువు లాంటి ఏరియాలకు లైన్ వేస్తూ ఈ ప్రాంత ప్రజలకు రైతులకు మేలు చేస్తానని వేలకోట్ల రూపాయలు వెచ్చిస్తామని ప్రగల్బాలు పలికి నేటికీ దాని ఊసు లేకుండా అసలు ఈ ముందుగా డిజైన్ చేసిన దాన్ని మార్చేసి ఈ ఇల్లందు బయ్యారం గుండాల ప్రాంతాలకు అణగదొచ్చే కార్యక్రమం చేశాడని విమర్శించారు. మీకు తెలుసు తెలంగాణ ఉద్యమం పుట్టిందే నీళ్ల కోసం నిధుల కోసం ఉపాధి ఉద్యోగాల కోసం కానీ మన సీతారామ ప్రాజెక్టు మీద వేల కోట రూపాయలు దండుకున్న దుస్థితి. పదవుల కోసం టిఆర్ఎస్ పార్టీ ఎంతటి కైనా దిగజారి అధికారం కోసం ఎంతటికైనా తెగిస్తుందని ఎద్దేవ చేశారు. బిజెపి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ప్రజలు సహకరిస్తే తప్పకుండా ఈ ప్రాంత రైతా గానికి పంట పొలాలకు నీళ్లు ఇచ్చే ఏర్పాట్లను ముమ్మారం చేసి ప్రాంత రైతాంగాన్ని ఆదుకుంటామని ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు. తెలంగాణ గడ్డమీద నాకు ఆశీర్వాదం దొరికింది, గతంలో నేను సాధించిన చరిత్ర ఉంది నేను ఒక మాట అడుగుతున్న తెలంగాణ ప్రజలు నాయకులను మాత్రమే చూడరు పార్టీలు మాత్రమే చూస్తారు, నాయకుడు ఎజెండా చూస్తారు, పార్టీ ఏం చేస్తుందో చూస్తారు, వారికి నచ్చితే ప్రగాల్బాలతో పని లేకుండా రాజుని చేస్తారు లేదంటే జీవితంలో రాజు కాలేవు అని జోష్యం పలికారు. మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వ్యవసాయం మీద కేసీఆర్ ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాల కు నీరు అందిస్తామని ప్రజలు ప్రగల్ బాలే తప్ప చేసింది ఏమీ లేదు. అంతే కాదు మీకు తెలిసిన ఖమ్మం మానుకోట ఇల్లందు ప్రధాన తిరిగి పైన వడ్లు పండిస్తే ఐకెపి సెంటర్ లో నా కాలంలో పిల్లలతో ఇండ్లలో సుఖంగా ఉండాల్సిన రైతులు ఓట్లు కొనుగోలు చేయాలంటే రైతులు గుండెలు బాగున్నారు. ప్రధానమంత్రి మాట ఒక గింజ కూడా వదిలిపెట్టకుండా మూడో తారీఖు నాకు తెలిస్తే రిజల్ట్ మూడో తారీకు తర్వాత ప్రభుత్వ ఏర్పడిన తర్వాత రైతులు పండించిన పంటకు 3100 చేస్తున్నాం ఇదే ఖమ్మం జిల్లాలో ఇదే ఖమ్మం జిల్లాలో మిర్చి పండే రైతాంగం తెలంగాణ రైతు సంఘానికి బేడీలు వేసి జైలు పెట్టిన చరిత్ర ఖమ్మం జిల్లాలో కేసీఆర్ దేఅని నిందించారు. ఇల్లందు నియోజకవర్గ పరిధిలో బిజెపి అభ్యర్థి రవీందర్ నాయకులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామ్ చందర్ నాయక్, శుక్లాల్ పాసి, రుద్రయ్య, కే సంజీవరెడ్డి, బానోత్ విజయలక్ష్మి, రామారావు, ధరావత్ బాలాజీ, ప్రభాకర్, సుచిత్ర పాసి సునీత బిజెపి పార్టీ అభిమానులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలన ప్రజలకు శ్రీరామరక్ష





- మాజీ కేంద్ర మంత్రి లాలూ రేణుకా చౌదరి

- సాంబశివరావును అధిక మెజార్టీతో గెలిపించండి

- కార్లు సింహాలు మనకొద్దు -హస్తం కంకి కొడవలి ముద్దు

-ధరణి దళితుల భూములను దోచుకుంది

-కొత్తగూడెం అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 22 (మనం ప్రతినిధి) :** కొత్తగూడెంలో బుధవారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్, టిడిపి, సిపిఎం, సిపిఐ ఎంఎల్, టీజేఎస్, వైయస్సార్ టిపి, లు బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా పట్టణంలోని పెద్ద బజార్ నందు నిర్వహించిన రోడ్ షోలో మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి మాట్లాడుతూ, టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు అష్ట కష్టాలు పడ్డారన్నారు. కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన వనమా వెంకటేశ్వరరావు అనే బిసి వ్యక్తిని నాయకునిగా నిలబెట్టి ప్రజల పక్షాన అసెంబ్లీకి పంపానన్నారు. కానీ ఆయన అటు బీసీలను, కాంగ్రెస్ పార్టీని నయవంచన చేసి తన స్వార్ధ ప్రయోజనాల కోసం టిఆర్ఎస్ చెంతన చేరి ఆస్తులు కూడబెట్టుకున్నారు. ఇదిలా ఉంటే ఆయన కుమారుడు నియోజకవర్గంలోని కుటుంబాలను కూలుస్తూ రాక్షస ఆనందం పొందుతున్నాడన్నారు. ఇటువంటి నాయకులకు ఓటు వేసి మన బ్రతుకులను మనమే పాడు చేసుకోవద్దు అని ప్రజలకు సూచించారు. మరో వ్యక్తి సింహంలా జూలు విరుచుకుంటూ ప్రజలపై అనేక దండయాత్రలు చేసిన సంఘటన 2014 నుండి 18 వరకు చూసామన్నారు. ఇవన్నీ అనుభవించిన కొత్తగూడెం ప్రజానీకానికి తెలుసు కూనంనేని సాంబశివరావు నీబద్ధత, పట్టుదల నిరంతరం ప్రజల శ్రేయస్సు కొరకు పని చేసే వ్యక్తిగా తనకు మీ గుండెల్లో చోటు ఉందని విషయం తెలిసిందే. ఈ కొత్తగూడెం నియోజకవర్గంలో నేను చేసిన అభివృద్ధి ఎంతో ఉందని అన్నారు. పాల్వంచలోని స్పాంజ్ మూసివేస్తే ప్రత్యేక చొరవ తీసుకొని ఎన్ఎండిసిలోకి కలిపిన ఘనత తనదేనని చెప్పారు. కెసిఆర్ ను గెలిపించి తను చేసే మోసాలలో మనము పాలు పంచుకోకూడదని చెప్పారు. కేటీపీఎస్, సింగరేణి లాంటి సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదేనని అన్నారు. కొత్తగూడెంలో ఆగిపోయిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే తిరిగి ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా పట్టణంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మిస్తామని చెప్పారు. ఈనెల 30న జరగబోవు ఎన్నికల్లో కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి కూనంనేని సాంబశివరావు అధిక మెజార్టీతో గెలిపించి రాబోవు కాంగ్రెస్ ప్రభుత్వానికి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిక్కసాని నాగేశ్వరరావు, నాగ సీతారాములు, ఆంతోటి పాల్, తోట దేవి ప్రసన్న, శంకర్ నాయక్, సిపిఐ పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష, ఏఐటియుసి నాయకులు గెద్దాడ నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాసరావు,హామాలి సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తరాల రాజు, మల్లయ్య, దళిత సంఘాల నాయకులు పూసపాటి శ్రీను, బొంకూరి పరమేష్ మంద హనుమంతు అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారు డీకొనడంతో దంపతులకు గాయాలు

**పాల్వంచ, నవంబర్ 22 (మనం న్యూస్ ) :** కారు డీకొనడంతో దంపతులకు గాయాలయ్యాయి. ఆలస్యంగా అందిన సమాచారం మేరకు గ్రామీణ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. వివరాల్లో కెలితే.. చుంచుపల్లి మండలం విద్యానగర్ కు చెందిన ఆరుద్ర ఉపేందర్, జ్యోతి దంపతులు ఈ నెల 18న ద్విచక్ర వాహనం పై భద్రాచలం బయలుదేరారు. మండల పరిధి నాగారం స్టేజి వద్ద వేగంగా సిగ్నల్ లేకుండా యూ టర్న్ తీసుకున్న కారు, ద్విచక్ర వాహనం డీ కొన్నాయి. దీంతో దంపతులకు గాయాలయ్యాయి. ఇప్పటి వరకు వైద్య చికిత్స పొందిన ఉపేందర్ బుధవారం గ్రామీణ స్టేషన్ లో పిర్యాదు చేశారు. హెడ్ కాన్స్టేబుల్ రాములు కేసు నమోదు చేశారు.

## డిజిటల్ టీవీ దొంగలు అరెస్టు

**ఇల్లందు, నవంబర్ 22 (మనం న్యూస్) :** ఇల్లందు పోలీస్ స్టేషన్లో బుధవారం సీఐ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు తెలిపిన వివరాల ప్రకారం నవంబర్ 15వ తారీఖున జేబీఎస్ స్కూల్లో దొంగతనం జరిగిందని 5 లక్షల రూపాయల విలువచేసే డిజిటల్ టీవీని దొంగిలించినబడినదని స్కూల్ ప్రధానోపాధ్యాయులు కమిటీ వారు ఇచ్చిన కంప్లైంట్ మేరకు పోలీసులు విచారణ చేపట్టి తక్కువ సమయంలోనే దొంగతనం చేసిన నేరస్తులను పట్టుకోవడం జరిగింధని ముద్దాయిలు నల్లాల అరవింద్, ఆకాష్ పాసి, జీవన్ పాసి, విచారణ నిమిత్తం బుధవారం ఇల్లందు కోర్టు లో రిమాండ్ చేయడమైనది అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.



# గెలుపే లక్ష్యంగా కోరం కనకన్న ప్రచారం





## అర్హులైన ప్రతి ఇంటికి 6 గ్యారంటీ పథకాలు అనే నినాదంతో ప్రచారం.

## ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు.

**ఇల్లందు, నవంబర్ 22 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణ పరిధిలోని 23 24 వార్డుల్లో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు టిడిపి పార్టీ కార్యకర్తలు నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరంకనకన్న గెలుపే లక్ష్యంగా ఇల్లందు



పట్టణంలో ముమ్మరంగా సిపిఐ టిడిపి జన సమితి వైఎస్ఆర్ సిపి బలపరుస్తున్న అభ్యర్థి కోరం కనకన్న గెలుపుకు ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు పాలుపంచుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు శక్తి వంచన లేకుండా ప్రచారాలు కొనసాగిస్తున్నారు.

ప్రచారంలో ముఖ్యంగా అర్హులైన ప్రతి ఇంటికి 6 గ్యారంటీలు గ్యారెంటీ అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రచారాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే నేడు ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 24,23 వార్డుల నందు నందు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కనకయ్య గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు టిడిపి పట్టణ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు టిడిపి వైఎస్ఆర్సిపి సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బారాసా కుటుంబ పాలనకు స్వస్తి పలకాలి

## కూనంనేని సాంబశివరావు గెలుపు ఖాయం

## :మాజీ మంత్రి రేణుకా చౌదరి.

**పాల్వంచ, నవంబర్ 22 ( మనం న్యూస్) :** ప్రజలను మోసం చేసి దోచుకున్నది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని, నిరుద్యోగుల ఆశలను, అభివృద్ధి పేరిట కోట్లు దండుకుని బారసా నాయకత్వం చోద్యం చూస్తుందని మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి పేర్కొన్నారు. కూనంనేని సాంబశివరావు గెలుపును ఎవరూ ఆపలేరనిస్పష్టం చేస్తూనే.. కొత్తగూడెం లో ఇప్పటి వరకు అరాచక సాగిందని తెలిపారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల రంగారావు ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేణుక చౌదరి మాట్లాడుతూ.. డిసి ఎమ్ ఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాసరావు కాంగ్రెస్ లో చేరడం ఎంతో ఆనందంగా ఉందని, కాంగ్రెస్ యువకుల్లో నూతన ఉత్సాహం వచ్చిందని కూనంనేని గెలుపు నల్లేరుపై నడకగా అభివర్ణించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు ఖచ్చితంగా కాంగ్రెస్ ఖాతాలో పడటం తథ్యం అన్నారు. కూటమి బలపరిచిన సిపిఐ అభ్యర్థి కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ కార్యకర్తలు కూనంనేని గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ఓట్లు చీల్చడం కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రభుత్వం ఏర్పాటు కాంగ్రెస్ తోనేనని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ధరణితో దో బూచులాడుతోందని,



కాలేశ్వరం పేరుతో భారీ ఎత్తున కమిషన్ లు దండుకుని విచ్చలవిడిదందాకు తెరాలేపారని దుయ్యాబట్టారు. కట్టిన కొద్దిపాటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నాణ్యత లోపించిందన్నారు. కేజీ టూ పీజీ విద్యలో ప్రభుత్వం విఫలమైందన్నారు. తెలంగాణ ను సర్వనాశనం చేసిన టిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలని, టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అధికార మదంతో నయవంచక పాలన సాగించారని పేర్కొన్నారు. ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆరు గ్యారంటీలు కచ్చితంగా ప్రభుత్వం ఏర్పాటు చేశాక అమలు చేస్తామని, మహిళలకు ప్రత్యేకమైన గ్యారంటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో డీసీ ఎమ్ ఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ జాతీయ నాయకులు ఎస్ ఏ జలీల్, మాజీ జడ్ పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల అధ్యక్షుడు నూకల రంగారావు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# హైదరాబాద్ కు ధీటుగా ఖమ్మం అభివృద్ధి

## కొనసాగేందుకు అజయ్ ని గెలిపించండి

## 29,46 డివిజన్ల ఎన్నికల ప్రచారం లో

## ఎన్నికల జిల్లా సమన్వయ కర్త గుండాల కృష్ణ

**ఖమ్మం, నవంబర్ 22(మనం న్యూస్):** రాష్ట్రం లోని మిగతా జిల్లాల వారు ఆశ్చర్య పడేలా హైదరాబాద్ కు ధీటుగా గడిచిన దశాబ్ద కాలంలో ఖమ్మం నియోజక వర్గం అభివృద్ధి చెందిందని దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారం, స్థానిక ఎం.ఎల్. ఎ.,రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కార్యదక్షత యే కారణమని బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల జిల్లా సమన్వయ కర్త గుండాల కృష్ణ పేర్కొన్నారు. ఈ నెల 30న జరగనున్న ఖమ్మం అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ నియోజక వర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ బుదవారం నగరంలోని 29వడివిజన్ అధ్యక్షులు యర్రా అప్పారావు,46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవీ ప్రసన్న కృష్ణ ల ఆధ్వర్యంలో ఆయా డివిజన్లలో జరిగిన ఎన్నికలప్రచారంలో కృష్ణ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన అజయ్ నాయకత్వంలో ఖమ్మం నగరం లో జరిగిన అభివృద్ధి తో పాటు దశాబ్ద కాలంగా ప్రభుత్వం అందించిన పదకాలను, ఎన్నికల మ్యానిఫెస్టో ను ఇంటింటికీ తిరిగి వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో 3వేల కోట్ల రూపాయల తో నియోజక వర్గం లో ఎన్నడూ జరగని అభివృద్ధిని చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి,మంత్రి అజయ్ కే దక్కుతుందన్నారు.గత ప్రభుత్వాల హయాం లో మురికి కుపంగా ఉన్న గోళ్ళపాడు కాలువను తెలంగాణ ప్రభుత్వ సహకారంతో రూ100 కోట్లతో ఆధునీకరించి సుగంధ పరిమళాలు వెదజల్లే లా చేసి ప్రజల సమస్యకు విముక్తి కల్పించడం జరిగిందన్నారు. మున్నేరు ముంపు కు అడ్డుకట్ట వేసేందుకు ఇరువైపులా సిమెంట్ గోడల నిర్మాణంకోసం 696 కోట్ల రూపాయల ను మంజూరు చేయించడం జరిగిందన్నారు. గుక్కెడు త్రాగు నీటికోసం నిత్యం నీటి యుద్దాలు జరిగే పరిస్థితి నుండి రూ.265 కోట్ల తో మిషన్ భగీరద పదకం కింద ఇంట్లో నే నల్లా తిప్పితే రోజు త్రాగు నీరు లభించేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.వీటితో పాటు లకారం ట్యాంక్ బండ్ నిర్మాణం, నూతన బస్టాండ్,నూతన మున్సిపల్ కార్యాలయ నిర్మాణం, దంసలాపురం రైల్వేబ్రిడ్జి నిర్మాణం, ఐటీ హబ్ ఏర్పాటు తో పాటు సీసీ డ్రైన్,రోడ్ల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు,ప్రధాన కూడళ్ల ఆధునీకరణ, వైకుంఠదామాల ఏర్పాటు,జిమ్ లు, పార్కుల ఏర్పాటు ను తెలంగాణ ప్రభుత్వ సహకారంతో వేలాది కోట్ల రూపాయలు వెచ్చించి చేయడం జరిగిందని తెలిపారు.దీనితో పాటు తెలంగాణ ప్రభుత్వ హయాంలో ప్రజల సంక్షేమానికి కూడా పెద్దపీట వేయడం జరిగిందని వివరించారు.ఈ అభివృద్ధి కొనసాగేందకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తు పై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను మరలా గెలిపించాలని కోరారు...ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల నాయకులు మాతంగి అనీల్, అద్దంకి శివ, బాస సైదులు, ధర్మారపు వెంకన్న, నారపాగు వెంకటేష్, బడే సాహెబ్,పాక సాయి, ఆలస్యం చిన్నరవి,అశోక్, హుస్సేన్ సాహెబ్,కనకం భద్రయ్య, దేవర వెంకన్న, యాదయ్య,కన్నం రమేశ్, శనిగరం ఉప్పలయ్య, బొల్లేపల్లి విజయ్, బాల్దే నాగేశ్వర రావు, తొగరు భాస్కర్, కాల్వొడ్డు శ్రీను, గోగే నాగులు, అచ్చిని వెంకన్న, అజ్జు,వేముల సత్యనారాయణ పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలకు పుట్టినిల్లు కాంగ్రెస్ పార్టీ

## పినపాక కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు

**ఆళ్ళపల్లి, నవంబర్ 22 (మనం న్యూస్):** అభివృద్ధి, సంక్షేమ పథకాలను మొట్టమొదట ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీయేనని పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రంలో నిరుపేద ప్రజలందరికీ అందాల్సిన సంక్షేమ పథకాలను వారికి అందకుండా వారికి అనుగుణంగా ఉండే కొన్ని వర్గాలకు చెందిన తమ పార్టీ ముఖ్య నేతలకే సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టిన బిఆర్ఎస్ కు ప్రజలు ఓటుతో స్వస్తి పలికే రోజు రానే వచ్చిందని పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు బుధవారం ఆళ్ళపల్లి మండలంలో పాయం గెలుపే లక్ష్యంగా టీజేఎస్, టీడీపీ, సీపీఐ మిత్రపక్షాలు బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం విజయాన్ని కాంక్షిస్తు కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు విస్తృతంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలైన



మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత లాంటి పలు అభివృద్ధి-సంక్షేమ పథకాలపై స్థానిక మండల అధ్యక్షులు పాయం రామనరసయ్య నేతృత్వంలో అనంతోగు, జిన్నెలగూడెం, తిర్లాపురం, ఆళ్ళపల్లి, పాతూరు, తదితర గ్రామాల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి పాయంను గెలిపించాలని మిత్ర పక్షాల నాయకులు కోరారు. రోడ్ షో లో



భాగంగా ఆళ్ళపల్లి, మర్కోడు ప్రధాన కూడళ్ళలో పాయం మాట్లాడుతూ.. గెలిచిన వెంటనే నా హయాంలో మంజూరైన బట్టుపల్లి -మామకన్ను రోడ్డు, కిన్నెరసాని వంతెన అసంపూర్తి పనులను ముందుగా పూర్తి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులుమాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పడిగ సమ్మయ్య, మొహమ్మద్ అతహార్, కరకపల్లి సుధాకర్, వాసం శ్రీకాంత్, ముత్తిలింగం, నరెడ్ల వెంకన్న, సదానందం, సాబీర్, పర్వీన్, సునిత, సుశీల, నర్సమ్మ, వసంతరావు, నర్సింహారావు, అగ్ని, భరత్, జానీ, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్

## పోలింగ్ శిక్షణ బాధ్యతగా భావించాలి



**మహబూబాబాద్, నవంబర్ 22 (మనం ప్రతినిధి) :** రెండో విడత పోలింగ్ శిక్షణ బాధ్యతగా తీసుకోవాలని సమగ్ర అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు. బుధవారం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శిక్షణ తరగతులలో భాగంగా రెండో విడత ను ఈనెల 21 ,22 తేదీలలో పిఓలు ఏపీవోలకు మహబూబాబాద్ నియోజకవర్గం వారికి డిగ్రీ కళాశాలలోనూ డోర్నకల్ నియోజకవర్గ వారికి మరిపెడలోని మోడల్ స్కూల్లోనూ శిక్షణ తరగతుల కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పాల్గొని పోలింగ్ విధానంపై పిఓలకు ఏపీవోలకు ఉండే బాధ్యతలను వివరించారు. అవగాహన ప్రధానమని ఆందోళన పడరాదన్నారు. పోలింగ్లో పాల్గొనే అధికారులు అందరికీ పోస్టల్ బ్యాలెట్లు అందజేస్తామని వేసుకునేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. నవంబర్ 30వ తేదీన చేపట్టే పోలింగ్ కు ఒకరోజు ముందుగానే అనగా 29వ తేదీన చేరుకో నవలసి ఉంటుందన్నారు. అందుకు తగిన ఏర్పాట్లు కూడా చేశామని పోలింగ్ సామాగ్రి స్వీకరించేటప్పుడు చెక్ లిస్టులో చూసుకొని ప్రతి ఒక్కటి స్వీకరించాలన్నారు. పోలింగ్ అధికారులు తొందరపడకూడదని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అన్ని వసతులు కల్పించామన్నారు. ఈ శిక్షణ తరగతుల కార్యక్రమంలో డోర్నకల్ మహబూ బాబాద్ రిటర్నింగ్ అధికారులు నరసింహారావు అలివేలు సహాయ రిటర్నింగ్ అధికారులు నాగ భవాని సైదులు నరేష్ భగవాన్ రెడ్డి శిక్షణ తరగతుల నోడల్ అధికారి రామారావు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హోమ్ ఓటింగ్ పటిష్టంగా చేపడతాం



**మహబూబాబాద్, నవంబర్ 22 (మనం ప్రతినిధి)** : ఈనెల 23, 24 తేదీలలో హోమ్ ఓటింగ్ను పటిష్టంగా చేపడతామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు. బుధవారం ఐ.డి. వో. సి. లోని కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ఎన్నికల కమిషన్ వీడియో కాన్ఫరెన్స్ ను ఢిల్లీ నుండి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ప్రధాన ఎన్నికల అధికారి నితీష్ కుమార్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజుతో కలిసి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక వివరిస్తూ...ఈనెల 23, 24 తేదీలలో హోమ్ ఓటింగ్ను నిర్వహిస్తున్నామని ఎటువంటి సమస్యలు రాకుండా పటిష్టంగా చేపడతామని తెలిపారు. జిల్లాలో 101 డోర్నకల్ నియోజకవర్గం 102 మహబూబాబాద్ నియోజకవర్గం లు ఉన్నాయన్నారు. ఓటర్ సమాచార స్లిప్పులను 87% పంపిణీ చేశామన్నారు అదేవిధంగా 7859 ఓటరు ఫోటో గుర్తింపు కార్డులు (ఏ పిక్ )లను పంపిణీ చేస్తున్నమన్నారు. పోలింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి విధులు నిర్వహిస్తున్న పోలింగ్ అధికారుల నుండి పోస్టల్ బ్యాలెట్ లను స్వీకరిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి నితీష్ కుమార్ వ్యాస్ మాట్లాడుతూ రిసెప్షన్ సెంటర్లు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు అన్ని సిద్ధం చేసుకోవాలన్నారు బ్యాలెట్ ఓట్స్ టెండర్ ఓట్స్ ప్రింటింగ్ ను అడిగి తెలుసుకున్నారు. రాండమైజేషన్ పక్కాగా నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ డేవిడ్ జడ్పి సీఈవో రమాదేవి ఎన్నికల నోడల్ అధికారులు నర్మదా రామారావు సుబ్బారావు ఎన్నికల విభాగం తాసిల్దార్ పవన్ కుమార్ రంజిత్ ఈడీఎం ఎన్ఐసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల తెలంగాణ - ప్రజల ఆకాంక్ష - మన కర్తవ్యం

### తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ



**తొర్రూరు, నవంబర్ 22 (మనం న్యూస్) :** తొర్రూరు మండలం వెలికట్ట లోని రామా ఉపేందర్ గార్డెన్లో నిర్వహించిన పదేళ్ల తెలంగాణ – ప్రజల ఆకాంక్షలు– మన కర్తవ్యం, తెలంగాణ ఓటర్స్ చైతన్య సదస్సుకు కర్ణాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ప్రొఫెసర్ కోదండరామ్. తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు విచ్చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ గా విధులు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, ఉపాధ్యాయులు మేధావులు కవులు కళాకారులు సబ్బండ జాతి రాష్ట్ర సాధన కోసం కృషి చేయడం జరిగింది కానీ ఈరోజు దొరల గడిలో బందీ అయింది బందీ అయిన తెలంగాణను విడిపించేందుకు మరో ఉద్యమం చేయాలి రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ చేస్తున్న విధానాలపై పలుమార్లు ప్రశ్నించడం జరిగింది ప్రశ్నించినందుకును దాడులు కేసులు పెట్టించడం మామూలు కాదని ముఖ్యంగా నీళ్లు, నిధులు, నియామకాలపై ఏర్పడ్డ తెలంగాణనేడునీళు లేవు నిధులు లేవు నియామకాలు కాళేశ్వరం ప్రాజెక్టు 30 కోట్ల బడ్జెట్ను లక్ష 30 కోట్లకు పెంచి కట్టించడం జరిగింది లక్ష కోట్ల రూపాయలు ప్రజల సొమ్మును దాచుకోవడం జరుగుతుంది కట్టిన నాలుగు సంవత్సరాలు కాగినప్పటికీ పిల్లర్లు కొంగడం బ్రిడ్జి క్రాక్ ఇవ్వడం వంటివి జరుగుతున్నాయి నాణ్యత లేకుండా కేవలం కమిషన్లకు కక్కుర్తి పడి లక్షల కోట్ల రూపాయలు దోసుకున్నాడని ఏమన్నా అంటే నేను సావు నోట్ల తలకాబెట్టి తెలంగాణ తెచ్చానని తెలంగాణ అమరవీరులను ప్రజలను మోసం చేస్తున్నారు. అమరవీరుల కుటుంబాలను పట్టించు కోకపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ఓడించేందుకే కాంగ్రెస్కు మద్దతిస్తున్న పాలకుర్తి నియోజకవర్గం లో యశస్వి రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి, సుప్రీంకోర్టు లాయర్ విపుల్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, కూరపాటి వెంకటనారాయణ, రఫీ నిరంజన్ రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేస్తామని హామీ ఇవ్వాలి

### డివిజన్ అధ్యక్షుడు కే.యాకయ్య



**తొర్రూరు, నవంబర్ 22 (మనం న్యూస్):** అన్ని పార్టీల మేనిఫెస్టోలలో కనీస వేతన చట్టం అమలు చేస్తామని నిబంధనలను పొందుపరచాలని.. ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ ల్యాబ్స్ మెడికల్ షాపులలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల హక్కులను సాధించుకోవడం కోసం సంఘటితంగా ఉద్యమించాలని ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ ల్యాబ్స్ వర్కర్స్ యూనియన్ తొర్రూరు డివిజన్ అధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కంటాయపాలెం రోడ్డులో ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ ల్యాబ్స్ వర్కర్స్ తొర్రూరు మండల సమావేశం యూనియన్ సభ్యులు నజీర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో యాకయ్య మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్లు ల్యాబ్ లు మెడికల్ షాపులలో చాలీచాలని వేతనాలతో బ్రతుకులు వెళ్లదీస్తున్న కార్మికులకు కనీస వేతన చట్ట ప్రకారం వేతనాలు అందించే విధంగా అన్ని పార్టీల మేనిఫెస్టోలో నిబంధనలు పొందుపరచాలని అన్నారు. తమ హక్కులను సాధించుకోవడానికి తమ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమిస్తేనే హక్కుల సాధన సాధ్యపడుతుందని అన్నారు. ప్రైవేటు హాస్పిటల్స్ ల్యాబ్స్ మెడికల్ షాపులలో విధులు నిర్వహిస్తున్న వారికి ఎలాంటి ఇబ్బందులు జరిగిన ఇబ్బందులు కలిగిన వ్యక్తికి ప్రైవేట్ హాస్పిటల్స్ వర్కర్స్ యూనియన్ అండగా ఉంటుందని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న సమాచారం అందిస్తే సమస్య పరిష్కరించే వరకు వెనుకడుగు వేయకుండా ముందుకు సాగాలని కార్మికులను కోరారు. ఈ సమావేశంలో ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు పెద్ది అనిల్, జిలకర రవి, ప్రకాష్, విజయ్, సందీప్, పబ్బోజు శ్రీనివాస్, నితీష్, గణేష్, పూర్ణచందర్, రాము, మధు, ప్రవీణ్, సలీం, సాగర్, మరో 50 మంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతులను అణిచి వేస్తున్న కేసీఆర్

### డబ్బు మద్యం ప్రజాస్వామ్యాన్ని కొనలేవు

### కెసిఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలి



**తొర్రూర్, నవంబర్ 22 (మనం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్న బి.ఆర్.ఎస్ పార్టీని ఇంటికి సాగనంపాలని టీజేసి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. బుధవారం తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటి – తెలంగాణ సమాఖ్య – జాగో తెలంగాణ %ఇ% భారత్ బచావో" సంఘాల ఆద్వర్యంలో ! పదేళ్ళ తెలంగాణ – ప్రజల ఆకాంక్షలు – కర్తవ్యాలు" బుధవారం రామ ఉపేంద్ర గార్డెన్ తెలంగాణ ఓటర్ సదస్సు లో పీపుల్స్ జాయింట్ కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా టి జే సిఅధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాల కేసీఆర్ పాలనను సాగనంపాలని ఆయన కోరారు . తెలంగాణ రాష్ట్రం లో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కార్మికులు సబండ జాతికి తెలంగాణ సంపద అందకుండా ఒక కేసీఆర్ కుటుంబమే అనుభవిస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు ప్రజలకు ఇది ఇస్తా , అది ఇస్తా అని మాయమాటలు చెబుతూ కాలం గడుపుకుంటూ వచ్చాడు. గాని స్కాములతో సంపాదించిన డబ్బుతో మద్యం, డబ్బు లతో ప్రజలకిచ్చి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కాలని చూస్తున్నాడు కానీ ప్రజలు చైతన్యవంతులని ఆయనకు తెలవదు అన్నారు. ఈసారి బిఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ వస్తే మా యువతకు ఉద్యోగాలు వస్తాయని ఆశించారు తప్ప, కెసిఆర్ కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఎందరో అమరవీరులు వారి ప్రాణాలను త్యాగం చేశారని ,అత్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. ఇలాంటి దోపిడీ , దగా, అణిచివేత ఉన్న రాష్ట్రం కోసం పోరాడలేదన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, బంధకి పుట్టిన గడ్డాన్ని ,ఈ గడ్డపై పోరాటం చేసి దొరల గడీలనే తరిమికొట్టిన చరిత్ర ఉందని అన్నారు. ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్లు దోచు కున్నాడని, ఆ దోసుకున్న డబ్బుతో ప్రజలను కొనాలని చూస్తున్నాడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య ,వైద్యం, సర్వనాశనం చేశారని అన్నారు. రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవము నడుస్తుందని అన్నారు. ప్రజలందరూ తన ఓటు హక్కును వినియోగించుకోవాలని ,ఆ ఓటు ప్రజాస్వామ్యంలో గొప్పదని ,ఆ ఓటు ద్వారా రాష్ట్ర భవిష్యత్తు దాగి ఉందన్నారు. ఆ ఓటు కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేధావులు విద్యావేత్తలు, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీపుల్స్ జేఏసీ కన్వీనర్ ప్రొఫేసర్ హరగోపాల్ , సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి, తెలంగాణ సామక్య సోదర బేగం జాగో తెలంగాణ చైర్మన్ పి. నిరూప్, భారత్ బచావో డాక్టర్ గోపినాథ్ , తెలంగాణ ఉద్యమకారులు సంక్షేమ సంఘం మహమ్మద్ గౌస్, తెలంగాణ మట్టిమనుషుల వేదిక వి. పాండురంగా రావు , తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆనాంచిని వెంకటేశ్వర్ రావు కోతుల బెడద బాధితుల సంఘం రవి నేత, తెలంగాణ కళాకారుల సంరక్షణ సమితి విష్ణు కిషోర్, పిడిఎఫ్ వట్టె రాజి రెడ్డి , తెలంగాణ సామాజిక కార్యకర్తల వేదిక ఏడిగి వెంకటేశ్ విద్యావేత్తలు, తెలంగాణ ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేను పక్కా లోకల్

## రెడ్యానాయక్ గెలుపు ఎవరు ఆపలేరు

**డోర్నకల్, నవంబర్ 22 (మనం న్యూస్):** డోర్నకల్ నియోజకవర్గ లోని ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని మన్నెగూడెం, కన్సరాతండా, దుబ్బతండా, కొత్త తండా, ములకలపల్లి, మల్లయ్య కుంటతండా,తోడేళ్లగూడెం, గ్రామాలలో పర్యటించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డి.ఎస్. రెడ్యా నాయక్‌కు ఘన స్వాగతం లభించింది. గ్రామాలలో కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆట, పాటలతో, కోలాటాల నడుమ పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు పలు గ్రామాలను పర్యటించిన ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ములకలపల్లి గ్రామంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాల అందించారని కొత్త కొత్త ఆలోచన విధానాలతో రాష్ట్రానికి అభివృద్ధి పథంలో ముందుండి నడిపించారని అలాంటి నాయకుడిని మరోసారి ముఖ్య మంత్రిగా చూడాలంటే మరో మారు తనకు భారీ సంఖ్యలో ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని. నేను కూతవేటు దూరంలోనే నేను ఉంటానని కార్యకర్తలకు నాయకు లకు ఏ ఇబ్బంది వచ్చినా అందు బాటులో ముందుండి వారి సహాయ సహకారాలు అందిస్తూ వారికి కష్టసుఖాల్లో ఎప్పుడూ తోడుంటా నని ఎవరికి ఏ ఆపద వచ్చినా ముందుంటానని తెలియజేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అందించిందని రైతులకు రైతుబంధు, మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రైతులకు రైతు రుణమాఫీ, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్, గృహలక్ష్మి, రైతు బీమా వంటి ఎన్నో సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రవేశపెట్టారని వారి నాయకత్వంలోనే అమలు జరిగాయని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే మరెన్నో సంక్షేమ పథకాలను కెసిఆర్ ప్రవేశపెట్టారని రైతులకు ఎకరాకు 16,000 రైతుబంధులు అందిస్తారని, ప్రతి మహిళకు 3000 రూపాయలు ప్రతినెలా అందిస్తారని, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తారని, రేషన్ కార్డులో ఉన్న ప్రతి మనిషికి రైతు బీమాను 5 లక్షల వరకు అందిస్తారని మరెన్నో సంక్షేమ కార్య క్రమాలను ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా తెలియజేశారు. దయచేసి ప్రజలు ప్రజలు గమనించి ఓటు వేయాలని చెప్పుడు మాటలు విని ఓటును వృధా చేసుకోవదని రాష్ట్రంలో మూడవసారి బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయంతో ప్రభుత్వం ఏర్పడుతుందని, తాను ఏడవసారి ఎమ్మెల్యేగా గెలుపొందుతానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కమల రామనాథం డోర్నకల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నున్న రమణ, ఎంపీపీ బాలు నాయక్, గొర్ల సత్తిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ కోటిలింగం, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# భూక్య సంగీతను గెలిపించండి

## డోర్నకల్ బిజెపి మండల అధ్యక్షుడు బాసాని నగేష్

**డోర్నకల్, నవంబర్ 22 (మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ ప్రచారంలో భాగంగా డోర్నకల్ మండల కేంద్రంలోని ఎన్నారై రాముతోండ గ్రామంలో ప్రచారం నిర్వహించిన భూక్య సంగీత రామతండా గ్రామంలో ప్రజలు కార్యకర్తలు బిజెపి మండలం అధ్యక్షుడు బాసాని, నగేష్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్, బిజెపి గ్రామపార్టీఅధ్యక్షుడు బానోత్ అశోక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య సంగీతకు ఘన స్వాగతం లభించింది. భారీ సంఖ్యలో ప్రజలు ప్రచారానికి తరలివచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య సంగీత మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని మిగతా జిల్లాలోని గ్రామాలు అభివృద్ధి చెందాయని డోర్నకల్ నియోజకవర్గం లోని డోర్నకల్ మండలం కేంద్రంలోని గ్రామాలు ఎలాంటి అభివృద్ధి జరగలేదని కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఏవి కూడా సక్రమంగా నిర్వర్తించలేదని అవి పేదవారికి అందరిని ద్రాక్ష గానే మిగిలినయని ఆమె అన్నారు. బిజెపి ప్రభుత్వం పేదలకు రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిందని రైతులకు రైతు సబ్సిడీ ఎరువుల సబ్సిడీ విత్తనాలకు సబ్సిడీ ఆయుష్మాన్భారత్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని రైతులకు రైతు భరోసా కింద సంవత్సరానికి రెండు దఫల రెండు రెండు వేలు అందించింది భారతీయ జనతా పార్టీ అని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడితే విద్యార్థులకు రైతులకు మహిళలకు వృద్ధులకు మరెన్నో సంక్షేమ పథకాలు భారతీయ జనతా పార్టీ ప్రవేశపెడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాముతండా గ్రామ భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు భూక్య శ్రీను,బానోతు అశోక్, నునావత్ వెంకన్న, ముఖ్య నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.







## దయాకర్ రావు గెలుపునకు పద్మశాలీల ప్రచారం

**తొర్రూరు, నవంబర్ 22 (మనం న్యూస్) :** పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపుకు మద్దతుగా సూరత్ నుండి సుమారు 40 కుటుంబాలు తొర్రూర్ కు వచ్చి పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, 13వ వార్డు కౌన్సిలర్ గుగులోత్ శంకర్ నాయక్, వార్డు అధ్యక్షుడు గంజి రవి ల ఆధ్వర్యంలో మద్దతు తెలిపి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన దయన్నను రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. వందలకోట్ల నిధులతో తొర్రూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత దయాకర్ రావుకే దక్కిందన్నారు. దయన్నతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్నారు.అమెరికా నుండి వచ్చి వెళ్లిపోయే వారికి అవకాశం కల్పిస్తే అభివృద్ధి శూన్యమన్నారు. పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థికి గౌడ కులస్తుల మద్దతు



**తొర్రూరు, నవంబర్ 22 (మనం న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపుకు గౌడ కులస్తులు మద్దతు తెలిపారు.తొర్రూరు మండల,పట్టణ గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో సభ్యులందరూ పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఝాన్సీ యశస్విని రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ బుధవారం స్వచ్ఛందంగా నలభై కుటుంబాల సభ్యులందరూ మద్దతు తెలుపుతూ 12వ వార్డు ఇన్చార్జ్ జలగం రామ్మూర్తి గౌడ్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో స్థానిక గౌడ కుల సంఘం పెద్ద గౌడ్ రమేష్ గౌడ్, సారకల గౌడ్ బొమ్మగాని నరసయ్య,యాకయ్య, కుల సంఘం సభ్యులు చీకటి శంకరయ్య,బండి ప్పలయ్య,రావుల రాములు,జలగం ఐలయ్య, కొంపెల్లి భాషయ్య జలగం నారాయణ, వెంకన్న,రమేష్, చిన్న రామచంద్రయ్య, బండి శంకరయ్య, కమలాకర్, లింగన్న, వెంకట వెంకట సోములు సంపత్ ,బొమ్మగాని మహేష్ మనోజ్, సాయి, రాకేష్,నాగన్న, యాకయ్య రాజు, సుధాకర్, పెద్ద వెంకన్న లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మాజీ సర్పంచులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి,నాయకులు మునుకుంట్ల నర్సయ్య,మెరుగు మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## పోలింగ్ శిక్షణ బాధ్యతగా తీసుకోవాలి : కలెక్టర్ శశాంక

**మరిపెడ, నవంబర్ 22 (మనం న్యూస్) :** రెండో విడత పోలింగ్ శిక్షణ బాధ్యతగా తీసుకోవాలని సమగ్ర అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు.బుధవారం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శిక్షణ తరగతులలో భాగంగా రెండో విడత ను ఈనెల 21 ,22 తేదీలలో పిఓలు ఏపీవోలకు మహబూబాబాద్ నియోజకవర్గం వారికి డిగ్రీ కళాశాలలోనూ డోర్నకల్ నియోజకవర్గ వారికి మరిపెడలోని మోడల్ స్కూల్లోనూ శిక్షణ తరగతుల కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పాల్గొని పోలింగ్ విధానంపై పిఓలకు ఏపీవోలకు ఉండే బాధ్యతలను వివరించారు. అవగాహన ప్రధానమని ఆందోళన పడరాదన్నారు. పోలింగ్లో పాల్గొనే అధికారులు అందరికీ పోస్టల్ బ్యాలెట్లు అందజేస్తామని వేసుకునేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. నవంబర్ 30వ తేదీన చేపట్టే పోలింగ్ కు ఒకరోజు ముందుగానే అనగా 29వ తేదీన చేరుకో నవలసి ఉంటుందన్నారు. అందుకు తగిన ఏర్పాట్లు కూడా చేశామని పోలింగ్ సామాగ్రి స్వీకరించేటప్పుడు చెక్ లిస్టులో చూసుకొని ప్రతి ఒక్కటి స్వీకరించాలన్నారు. పోలింగ్ అధికారులు తొందరపడకూడదని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అన్ని వసతులు కల్పించామన్నారు. ఈ శిక్షణ తరగతుల కార్యక్రమంలో డోర్నకల్ మహబూబాబాద్ రిటర్నింగ్ అధికారులు నరసింహారావు అలివేలు సహాయ రిటర్నింగ్ అధికారులు నాగ భవాని సైదులు నరేష్ భగవాన్ రెడ్డి శిక్షణ తరగతుల నోడల్ అధికారి రామారావు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.